సాక్షి 24|7

జయశంకర్ భూపాలపల్లి

బుధవారం
3-1-2018

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- గ్రామాల్లో గిరిజన వస్తువులు సేకరిస్తున్న ఐటీడీఏ బృందం

- 9లో ▸



మేడారంలో నిర్మిస్తున్న మ్యూజియం

స్పందించాల్సిందే..

లేదంటే కఠిన చర్యలు తప్పవు

- 9న ఒక నెల జీతం చెల్లించాలి
- 10న జరిగే సమావేశానికి రండి
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- బిల్ట్ యాజమాన్యంపై మంత్రుల ఫైర్



యూనియన్ల నాయకులు, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

సాక్షి ప్రతినిధి, వరంగల్: నెలరోజులుగా బిల్ట్ కార్మికులు చేస్తున్న దీక్షలు, యాజమాన్య నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మొండివైఖరి వీడి కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. బిల్ట్ పునరుద్ధరణ, కార్మికుల పెండింగ్ జీతాల సమస్యలపై డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, గిరిజన శాఖమంత్రి చందూలాల్ ఆధ్వర్యంలో బిల్ట్ కంపెనీ ప్రతినిధులు, కార్మిక నాయకులతో మంగళవారం

- మిగతా 2లో ▸

అమానుషం

కిరాతకంగా చంపి.. ఆపై దహనం చేసి

- వెంకటాపురం మండలం పెద్దాపురంలో మహిళ దారుణ హత్య
- తోబుట్టువే నిందితుడు
- మృతురాలు సారక్క తెలంగాణ జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు



ఏదుల సారక్క (ఫైల్)

మాటు వేసి.. మట్టుబెట్టి

- తండ్రి, పినతల్లిని హత్య చేసిన కుమారులు
- సహకరించిన ఇతర కుటుంబ సభ్యులు
- కాజీపేట శివారు సోమిడిలో దారుణం



ఎల్లయ్య, పూలమ్మ(ఫైల్)

- వివరాలు 3లో ▸

పనుల్లో జాప్యం వద్దు

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష

- 8,9లో ▸

రవిది హత్యే

- 7లో ▸

- కుమారుడి దాడితోనే మృతి
- నిర్ధారించిన పోలీసులు
- మృతుడి తండ్రి ఫిర్యాదుతో విచారణ

స్థానచలనం..

జయశంకర్, జనగామ, మహబూబాబాద్ కలెక్టర్లు బదిలీ

- స్టేట్ ఆర్కైవ్స్ డైరెక్టర్‌గా మురళి, పెద్దపల్లికి శ్రీదేవసేన
- వీరి స్థానంలో ఇన్‌చార్జి కలెక్టర్ల నియామకం
- జయశంకర్‌కు కర్ణన్.. మహబూబాబాద్‌కు లోకేశ్ కుమార్
- జనగామకు అనితారామచంద్రన్..
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

సాక్షి ప్రతినిధి, వరంగల్:

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ముగ్గురు కలెక్టర్లు ఏకకాలంలో బదిలీ అయ్యారు. జనగామ కలెక్టర్ అల్లమ రాజు శ్రీదేవసేన.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. జయశంకర్ జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి స్టేట్ ఆర్కైవ్స్ డైరెక్టర్‌గా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతీమీనా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

నలుగురు ఇన్‌చార్జిలే..

జిల్లాల పునర్విభజన తర్వాత వరంగల్ జిల్లా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలుగా ఏర్పడింది. 15 రోజుల క్రితం వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్‌గా ఉన్న ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కుమురం భీం జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా మహబూబాబాద్, జయశంకర్ జిల్లాల కలెక్టర్లను ఇతర పోస్టులకు బదిలీ చేయగా.. జనగామ కలెక్టర్ దేవసేనను మాత్రం

- మిగతా 2లో ▸

జయశంకర్ భూపాలపల్లి
బుధవారం | జనవరి | 3 | 2018
సాక్షి

శభాష్ సారంగపాణి..

- సమయస్ఫూర్తితో ముగ్గురికి ప్రాణభిక్ష
- విద్యుదాఘాతం నుంచి రక్షించిన యువకుడు

భూపాలపల్లి రూరల్: విద్యుత్‌షాక్‌కు గురైన ముగ్గురు కుటుంబ సభ్యులను కాపాడిన సంఘటన మండలంలోని ఎస్‌ఎం కొత్తపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అంబటి స్వరూప దుస్తులు ఉతికి ఆరేస్తుండగా హఠాత్తుగా కరెంట్ సరఫరా జరిగింది. దీంతో స్వరూపతోపాటు పక్కనే ఉన్న ఆమె కూతురికి షాక్ తగిలింది. వారిని కాపాడేందుకు స్వరూప భర్త సాంబయ్య ప్రయత్నించగా సాంబయ్య కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడు. అటునుంచి వెళ్తున్న స్థానికుడు సారంగాపాణి కర్ర సాయంతో వైర్‌ను తెంపి ముగ్గురిని ప్రాణాపాయం నుంచి కాపాడాడు. దీంతో గ్రామస్తులు, సాంబయ్య బంధువులు కుటుంబ సభ్యులు సారంగపాణి సమయస్ఫూర్తిని, సాహసాన్ని మెచ్చుకుని కృతజ్ఞతలు తెలిపారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య


జీవిత(ఫైల్)

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఉరివేసుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం పోతుగల్లు గ్రామానికి చెందిన శ్రీరాం పైడికి 12 ఏళ్ల క్రితం చిట్యాల మండలం నైనపాక గ్రామానికి చెందిన జీవితతో వివాహమైంది.కాగా దంపతులిద్దరూ కూలీ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడంతో మనోవేదనకు గురైన జీవిత (33) ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి భర్త పైడి, కుమారులు రాకేష్, రాహుల్ ఉన్నారు. మృతురాలి అన్న భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా రాజు తెలిపారు.

కొత్త జిల్లాలకు డైరెక్ట్ రిక్రూట్ ఎంపీడీఓలు

- భూపాలపల్లికి ఇద్దరు, రూరల్ జిల్లాకు ఇద్దరు
- మహబూబాబాద్ జిల్లాకు నలుగురు
- జనగామకు ఒక్కరు

వరంగల్ రూరల్: వరంగల్ ఉమ్మడి జిల్లాకు 9 మంది ఎంపీడీఓలను డైరెక్ట్ రిక్రూట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబాబాద్‌కు నలుగురు ఎంపీడీఓలు, వరంగల్ రూరల్‌కు ఇద్దరు, జయశంకర్ భూపాలపల్లికి ఇద్దరు, జనగామ జిల్లాకు ఒక్కరిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆయా జిల్లాల వారీగా నియమితులైన ఎంపీడీఓల వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లాకు వేణుగోపాల్, ఎ.శ్రీనివాస్, సింగారపు కుమార్, జి.బాబును కేటాయించారు. మరిపెడ ఎంపీడీఓగా సింగారపు కుమార్‌ను నియమిస్తూ జెడ్పీ చైర్ పర్సన్ గద్దల పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా ముగ్గురికి పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి ఎంపీడీఓగా జి.పల్లవికి, పర్వతగిరి ఎంపీడీఓగా సంతోష్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. జనగామ జిల్లాలో శ్రీవాణికి పోస్టింగ్ ఇచ్చారు.

మద్యం మత్తులో సెల్‌టవర్ ఎక్కి ఒకరి ఆత్మహత్యాయత్నం

టేకుమట్ల: ఇటీవల మద్యంమత్తులో ఓ యువకుడు సెల్ టవర్ ఎక్కిన ఘటన మరకముందే సోమవారం అర్ధరాత్రి మద్యం మత్తులో మేకల సంపత్(45) అనే వ్యక్తి సెల్ టవర్ ఎక్కి నానా హంగామా సృష్టించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సెల్‌టవర్ వద్దకు చేరుకుని అతడితో మాట్లాడి దిగాల్సిందిగా కోరారు. చివరికి మంగళవారం తెల్లవారు జామున టవర్ నుంచి కిందికి దిగడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి, ఆత్మహత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ యాదన్న తెలిపారు.

సెల్ టవర్లకు రక్షణ చర్యలు కరువు.

సెల్‌టవర్ల వద్ద రక్షణ చర్యలు లేకపోవడంతో మద్యం మత్తులో కొందరు సెల్ టవర్లను ఎక్కి ప్రజలకు, పోలీసులను ఇబ్బందులు కలిగించడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ సెల్ టవర్ వద్ద ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసినట్లయితే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎక్కడ చూసినా సెల్‌టవర్ల వద్ద రక్షణ చర్యలు లేవని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సంబంధిత అధికారులకు సూచించాలని ప్రజలు కోరుతున్నారు.

ఫుల్లుగా తాగేశారు..

- గతేడాది రూ.293 కోట్ల మద్యం విక్రయాలు
- రెండు రోజుల్లోనే రూ.4.80 కోట్ల వ్యాపారం
- ఏరులై పారిన మద్యం



భూపాలపల్లి అర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో మందుబాబులు మద్యం మత్తులో మునిగితేలారు. జిల్లాలో 55 మద్యం దుకాణాలు, 3 బార్ అండ్ రెస్టారెంట్లు ఉండగా ఏడాది పొడవునా రూ.293 కోట్ల మద్యం విక్రయాలు జరగగా డిసెంబర్ 30, 31 తేదీల్లో రూ.4.80 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు తెలిపారు. గత రెండు సంవత్సరాలతో పోల్చుకుంటే గడిచిన ఏడాది మద్యం విక్రయాలు పెరిగినట్లు తెలిసింది.

ఏరులై పారిన మద్యం

నూతన సంవత్సరం సందర్భంగా మందు బాబులు తాగి మద్యం మత్తులో ఊగిపోయారు. జిల్లా కేంద్రంతోపాటు గ్రామాల్లో సైతం మద్యం ఏరులైపారింది. యువకులు సంబరాల్లో భాగంగా మద్యం తాగేందుకే అధిక ప్రాధాన్యమిచ్చారు. దీంతో ఎక్సైజ్ శాఖ కాసుల గలగలమంది.

జిల్లాలో మరింత పెరగనున్న మద్యం విక్రయాలు

నూతన సంవత్సరం సందర్భంగా రెండు రోజుల్లోనే సుమారు రూ.5 కోట్ల విక్రయాలు జరగగా రానున్న మేడారం జాతర సందర్భంగా మద్యం విక్రయాలు మరింత ఊపందుకోనున్నాయి. మేడారం జాతరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. ఈ జాతరలో మద్యం, మాంసం విక్రయాలు ఎక్కువగా జరుగుతాయి. నాలుగు రోజులపాటు సాగే ఈ జాతరలో సుమారు ఇరువై కోట్ల మద్యం విక్రయాలు జరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

స్పందించాల్సిందే..

మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కమలాపూర్ రేయాన్స్ ఫ్యాక్టరీ(బిల్ట్–బల్లాపూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్) కార్మికుల పట్ల కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణిపై ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, హోంమంత్రి, కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, గిరిజన, పర్యాటక శాఖ మంత్రి చందూలాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులు మంత్రులకు తమ గోడు వెల్లబోసుకున్నారు. వేతనాలు ఇవ్వమని అడిగితే డెడ్‌లైన్లు పెడుతున్నారు తప్ప అమలు చేయడం లేదని తెలిపారు. ఫ్యాక్టరీ మూతపడడంతో పనిలేకుండా రోడ్డున పడిన దాదాపు 750 మంది కార్మికులకు 2018 జనవరి 9లోపు ఒక నెల జీతం చెల్లించాలంటూ కంపెనీ ప్రతినిధికి మంత్రులు డెడ్‌లైన్ విధించారు. సంక్రాంతి పండగ దృష్టిలో ఉంచుకుని ఈ ఆదేశాలు కచ్చితంగా పాటించాలని మంత్రులు అన్నారు. బిల్ట్ పునరుద్ధరణపై జనవరి 10న సచివాలయంలో మంత్రులతో జరిగే సమావేశానికి బిల్ట్ కంపెనీ సీఈఓ స్వయంగా హాజరుకావాలని ఆదేశించారు. ఈ రెండింటిలో ఏదీ అమలు చేయకపోయినా తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బిల్ట్ యాజమాన్యం అడిగిన ప్రతీ డిమాండ్‌కి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి గుర్తు చేశారు. అప్పుడు సానుకూలంగా స్పందించి... త్వరలో కంపెనీ పునరుద్ధరిస్తామని చెప్పి మూడేళ్లుగా ఉలుకుపలుకు లేకుండా ఉండటాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్నామని కడియం మండిపడ్డారు. రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చినా కంపెనీ యాజమాన్యం ఫ్యాక్టరీ ప్రారంభించకపోగా 32 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం మంచిది కాదన్నారు. వీరి తీరు మారకపోతే చట్టపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు ఏకకాలంలో చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ అహ్మద్ నదీమ్, జాయింట్ కమిషనర్ భాగ్యనాయక్, డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, బిల్ట్ ఇండస్ట్రీ డిప్యూటీ జనరల్ మేనేజర్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

స్థానచలనం..

మొదటిపేజీ తరువాయి

పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ చేశారు. ఈ క్రమంలో మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించలేదు. మూడు పొట్ట ఇతర జిల్లాల కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జనగామ జిల్లా బాధ్యతలను యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాధ్యతలను మంచిర్యాల కలెక్టర్ కర్ణన్, మహబూబాబాద్ జిల్లా బాధ్యతలను ఖమ్మం కలెక్టర్ లోకేశ్ కుమార్‌కు అప్పగించారు. ఇప్పటికే వరంగల్ రూరల్ జిల్లా బాధ్యతలను వరంగల్ అర్బన్ కలెక్టర్ అమ్రపాలికి అప్పగించారు. దీంతో వరంగల్ అర్బన్‌ను మినహాయిస్తే మిగిలిన నాలుగు జిల్లాలకు ఇన్‌చార్జి కలెక్టర్లు బాధ్యులుగా ఉన్నారు.

కుదురుకునే లోపు

కొత్త జిల్లాలు ఏర్పాటైన తర్వాత అరకొర సౌకర్యాల మధ్య జిల్లా పాలనను గాడిలో పెట్టడంలో ముగ్గురు కలెక్టర్లు ఎంతగానో శ్రమించారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్రమపద్ధతిలో ముందుకు తీసుకుపోయే క్రమంలో ఒకేసారి ముగ్గురు కలెక్టర్లు బదిలీ అయ్యారు. దీనికి తోడు కొత్త కలెక్టర్లను నియమించకపోవడంతో అభివృద్ధి పనులు మందగించే అవకాశం ఉంది. మేడారం సమ్మక్క– సారలమ్మ మహాజాతర జనవరి 31 నుంచి జరగనుంది. నెల రోజుల వ్యవధి కూడా లేదు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కలెక్టర్ మురళి బదిలీ కావడం జాతర పనులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

- జిల్లాల పునర్విభజన అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తొలి కలెక్టర్‌గా ఆకునూరి మురళి నియమితులయ్యారు. ఆదివాసీ గూడెలను స్వయంగా సందర్శించడం, అక్కడే బస చేయడం వంటి కార్యక్రమాలతో అనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. లబ్ధిదారులే భాగస్వాములుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరిచి స్వయంగా తన కూతురికి ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీటితో పాటె అనేక వివాదాలు కలెక్టర్ మురళిని చుట్టుముట్టాయి. పలు సందర్భాల్లో కలెక్టర్ మురళి చేసిన వ్యాఖ్యలు దుమారం లేపాయి. ఇటీవల గణపురం ఎంపీడీఓను సస్పెండ్ చేయడంతో జిల్లాలో ఉన్న ఎంపీడీఓలందరూ విధులు బహిష్కరించారు. దీనికి తోడు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి పంపుహౌస్ల భూసేకరణ, నిర్మాణ పనుల పర్యవేక్షణ పట్ల కలెక్టర్ మురళి ఉదాసీనంగా వ్యవహరించడం ఆయనకు ప్రతిబంధకంగా మారింది. దీనిపై ఇటీవల జిల్లాలో పర్యటించిన సీఎం కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.


కలెక్టర్ మురళి

- జనగామ జిల్లా కలెక్టర్ అల్లమరాజు శ్రీదేవ సేన డైనమిక్ లేడీగా పేరు తెచ్చుకున్నారు. జిల్లా కేంద్రానికి సంబంధించి నూతన భవనాల స్థల సేకరణను సాధ్యమైనంత త్వరగా చేపట్టారు. ప్రొటోకాల్, బతుకమ్మ కుంట స్థలం విషయంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి, కలెక్టర్ శ్రీదేవ సేనకు మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసుకునే వరకు వెళ్లింది. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఫిర్యాదు మేరకు స్పీకర్ శాసన సభాహక్కుల ఉల్లంఘన నోటీసులను శ్రీదేవసేనకు జారీ చేశారు. ఈ వివాదం కొనసాగుతుండగానే శ్రీదేవసేన పెద్దపల్లికి బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో పంపుహౌస్‌లు, బ్యారేజీలు పెద్దపల్లి జిల్లాలో ఉన్నాయి. వీటికి సంబంధించిన భూసేకరణకు సంబంధించి అప్పటి కలెక్టర్ అలుగు వర్షిణి పనితీరుపై సంతృప్తి చెందని ప్రభుత్వం ఆమెను బదిలీ చేసింది. తాజాగా రెవెన్యూ వ్యవహారాల్లో పట్టు ఉందని పేరు తెచ్చుకున్న శ్రీదేవ సేనను పెద్దపల్లి జిల్లాకు కలెక్టర్‌గా నియమించారు.
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రీతిమీనా ముక్కుసూటిగా వ్యవహరించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. మౌలిక సదుపాయాలు కల్పించారు. ఇందుకోసం ప్రత్యేక నిధులు ఉపయోగించారు. అదేవిధంగా బయ్యారంలో మోడల్ ప్రాథమిక ఆస్పత్రిగా మార్పు చేసి కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలకు రూపకల్పన చేశారు. జిల్లా కేంద్రంలో కోటి రూపాయల వ్యయంతో రెండు పార్కుల నిర్మాణాన్ని కలెక్టర్ చేపట్టారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కొనసాగించడంలో కలెక్టర్ మీనా విఫలమయ్యారు. దీని ప్రభావం అభివృద్ధి పనుల విషయంలో పడింది. ముఖ్యంగా కలెక్టర్ మీనా, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ల మధ్య వివాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ విషయంపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాల్సి వచ్చింది.

అమానుషం..

ఆస్తి కోసం కుటుంబ సభ్యులు అమానవీయంగా ప్రవర్తించారు. పైసల కోసం రక్త సంబంధాన్ని మరిచారు. వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటలో కుమారులే కన్నతండ్రితోపాటు పినతల్లిని దారుణంగా హత్య చేయగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం పెద్దాపురంలో కష్టాల్లో చెల్లికి అండగా నిలవాల్సిన అన్నే ఆమెను అడవిలో సజీవ దహనం చేశాడు. మంగళవారం వెలుగు చూసిన ఈ ఘటనలు ఆయా ప్రాంతాల్లో విషాదం నింపాయి.

ఆస్తి కోసం ఘాతుకం

- రక్తసంబంధాన్ని మరిచి కిరాతకం
- కాజీపేటలో కుమారుల చేతిలో వృద్ధ దంపతుల దారుణ హత్య
- వెంకటాపురం మండలం పెద్దాపురంలో తోబుట్టువు చేతిలో చెల్లెలి సజీవ దహనం
- మృతురాలు తెలంగాణ జాగృతి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు




దహనం చేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్, గ్రామస్తులు (కింద కూర్చొని ఉన్న వ్యక్తి నిందితుడు ఎల్లయ్య)

కిరాతకంగా చంపి.. ఆపై దహనం చేసి..

వెంకటాపురం(ఎం): చీపురు పుల్లల సేకరణకు వెళ్లిన ఓ మహిళ కానరాని లోకాలకు చేరింది. భూతగాదాల నేపథ్యంలో ప్రత్యర్థులు ఆమెపై దాడి చేసి, హత్యకు పాల్పడ్డారు. అనంతరం అడవిలోనే కాల్చి బూడిద చేశారు. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం(ఎం) మండలంలోని పెద్దాపురంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

గ్రామస్తులు, విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. పెద్దాపురం గ్రామానికి చెందిన ఏదుల సారక్క (38)కు గతంలో వివాహం కాగా భర్తకు దూరంగా ఉంటోంది. ప్రస్తుతం తెలంగాణ జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తోంది. రెండేళ్లుగా ఆమె అన్న ఎల్లయ్యతో భూమి విషయంలో వివాదం నెలకొంది. ఈ క్రమంలోనే ఆమె 2017, డిసెంబర్ 30న ఇదే గ్రామానికి చెందిన మచ్చల మల్లమ్మతో కలిసి చీపురు పుల్లలను సేకరించేందుకు ఎర్ర చెరువు సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. తిరిగి ఇద్దరు కలిసి ఇంటికి తిరిగొస్తుండగా ఎర్రచెరువు సమీపంలో ఆమె అన్న ఎల్లయ్యతోపాటు అతడి కుమారుడు స్వామి అడ్డగించి సారక్కపై కర్రలతో దాడి చేశారు. మల్లమ్మను హెచ్చరించి వదిలేయడంతో భయంతో ఇంటికి చేరుకుంది. అనంతరం స్పృహ కోల్పోయిన సారక్కను వారు ఎడ్లబండ్లపై గట్టమ్మ అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అక్కడ కట్టెలు పేర్చి సజీవ దహనం చేశారు.



ఏదుల సారక్క(ఫైల్)

శనివారం అదృశ్యమైన సారక్క కోసం ఆమె సోదరి లక్ష్మి ఆరా తీయగా మల్లమ్మ నుంచి సరైన సమాధానం రాలేదు. దీంతో సోమవారం వరకు వేచి చూసిన ఆమె మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో వెంకటాపురం పోలీసులు రంగంలోకి దిగి గ్రామస్తుల సహకారంతో మల్లమ్మను, నిందితుడిగా భావిస్తున్న ఎల్లయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా జరిగిన విషయం వెల్లడించినట్లు తెలిసింది. అనంతరం ఎర్రచెరువు మీదుగా సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గట్టమ్మ అటవీ ప్రాంతంలోకి పోలీసులను తీసుకెళ్లి సారక్కను దహనం చేసిన స్థలాన్ని ఎల్లయ్య చూపించినట్లు గ్రామస్తులు తెలిపారు. తన కుమారుడితో కలిసి సారక్కను హత్య చేసినట్లు ఎల్లయ్య పోలీసుల విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. ఈ విషయమై వెంకటాపురం ఎస్సై పోగుల శ్రీకాంత్‌ను వివరణ కోరగా సారక్క బంధువు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేశామన్నారు. మంగళవారం విచారణ చేపట్టగా పెద్దాపురం అటవీ ప్రాంతంలో సారక్కను చంపి కాల్చివేసినట్లు ప్రాథమికంగా తెలిసిందన్నారు. అయితే నిందితుల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉందన్నారు.

విషాదం మిగిల్చిన వేడుకలు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



వివరాలు సేకరిస్తున్న ఇన్‌స్పెక్టర్ సంతోష్

కాజీపేట అర్బన్: నూతన సంవత్సర వేడుకలు విషాదాన్ని మిగిల్చాయి. ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కాజీపేట మండలంలోని కడిపికొండ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారానికి చెందిన బానావత్ నందు-పద్మ దంపతులు పదిహేను సంవత్సరాల క్రితం కూలి పనుల నిమిత్తం కడిపికొండకు వలస వచ్చారు. వీరికి ఇద్దరు కుమారులు సంపత్, నరేష్ ఉన్నారు. పెద్ద కుమారుడు, సంపత్, నందు దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. చిన్న కుమారుడు నరేష్(18) కడిపికొండలోని ఓ బార్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకునేందుకు స్నేహితులు, బంధువులతో కలిసి ఇంటి నుంచి నరేష్ బయటకు వెళ్లాడు. కడిపికొండ, రాంపూర్‌లో మద్యం సేవించి సోమవారం రాత్రి కడిపికొండ శివారులోని శివాలయం వద్ద పడిపోయాడు. మంగళవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన వ్యక్తి మార్నింగ్ వాక్ వెళ్తున్న క్రమంలో నరేష్‌ను గమనించి 100కు డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించాడు.

సమాచారం అందుకున్న మడికొండ ఇన్‌స్పెక్టర్ సంతోష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అధికంగా మద్యం సేవించి నరేష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు.

మాటు వేసి.. మట్టుబెట్టి



పూలమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

కాజీపేట: ఆస్తి కోసం కుటుంబ సభ్యులు అమానవీయంగా ప్రవర్తించారు. పైసల కోసం పేగుబంధాన్ని మరిచారు. చనిపోతే తలకొరివి పెట్టి పున్నామ నరకం నుంచి రక్షిస్తారనున్నకున్న కుమారులే కన్నతండ్రితోపాటు పినతల్లిని హత్య చేశారు. ఈ సంఘటన వరంగల్ నగరంలోని కాజీపేట పరిధిలోని సోమిడి శివారులో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మృతుల బంధువుల కథనం ప్రకారం.. సోమిడి శివారులో నివాసముంటున్న సుంచు ఎల్లయ్య(72), ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. గతంలో ఎల్లయ్య రైల్వేలో ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొందాడు. 12 ఏళ్ల క్రితం భార్య ఎల్లమ్మ మృతి చెందడంతో హసన్‌పర్తికి చెందిన పూలమ్మ(60)ను రెండో వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య కుమారులు ముగ్గురు తరచూ ఎల్లయ్యతో ఆస్తి, పింఛన్ డబ్బుల కోసం గొడవపడుతుడేవారు. దీంతో అతడు సోమిడి శివారులో వేరొక ఇల్లు నిర్మించుకుని నివాసముంటున్నాడు. ఈ క్రమంలోనే సోమిడిలో ఎకరం భూమిని ఎల్లయ్య ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి డెవలప్‌మెంట్ కోసం ఇచ్చాడు. భూమి అమ్మగా వచ్చిన డబ్బుల్లో ముగ్గురు కుమారులకు వాటా ఇవ్వడంతోపాటు తండ్రి వాటా తీసుకున్నాడు. పింఛన్ డబ్బులు తమకు ఇవ్వకపోవడమేగాక భూమి డబ్బుల్లో కూడా వాటా తీసుకోవడంతో కోపం పెంచుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున వృద్ధ దంపతుల ఇంటి ఆవరణలో మాటు వేసి, పూలమ్మ బయటికి రాగానే గొడ్డళ్లు, కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఆ తర్వాత ఇంట్లో నిద్రిస్తున్న ఎల్లయ్యను హత్య చేశారు. ఉదయం పాలు పోయడం కోసం వచ్చిన మహిళ ఆరుబయట రక్తపు మడుగులో పడి ఉన్న పూలమ్మను చూడడంతో ఘటన వెలుగు చూసింది.



ఎల్లయ్య మృతదేహం

పథకం ప్రకారమే హత్య ?

మంగళవారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూమ్‌కు వెళ్లడానికి బయటకు వచ్చిన పూలమ్మపై నిందితులు ఒక్కసారిగా మారణాయుధాలతో దాడి చేసి హతమార్చినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతే బెడ్‌రూంలో నిద్రిస్తున్న ఎల్లయ్యపై ఒక్కసారిగా దాడి చేసి కత్తులు, గొడ్డలితో నరికి చంపినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఎల్లయ్య మృతదేహంపై దాదాపు 30కిపైగా కత్తిపోట్లు జల్లెడ పట్టినట్లుగా ఉన్నాయని బంధువులు తెలిపారు.

హత్య అనంతరం శివాలయంలో పూజలు ?

వృద్ధ దంపతులను హత్య చేసిన తర్వాత ఓ నిందితుడు కాజీపేటలోని శివాలయానికి వెళ్లి పూజలు చేసి వచ్చినట్లు తెలిసింది. ఏమి తెలియనట్లుగానే మృతదేహాల ముందుకు వచ్చి బోరున విలపించారు. తీరా వారే నిందితులని పోలీసులు గుర్తించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. నిందితుల ఇళ్లలో దుస్తులు పిండి ఉండడంతోపాటు దారి పొడవునా రక్తపు మరకలను అధికారులు గుర్తించారు. ఆస్తి కోసమే కుటుంబ సభ్యులు ఇద్దరిని హత్య చేశారని మృతురాలు పూలమ్మ తరపు బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో ఉందని, త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు తెలిపారు.

నిందితుల జాడ చూపిన డాగ్‌స్క్వాడ్



అనుమానితుల ఇళ్లలోకి వెళ్లిన జాగిలాలు

సమాచారం అందుకున్న డీసీపీ వెంకట్రామ్‌రెడ్డి, ఏసీపీ సత్యనారాయణ, సీఐ అజయ్ క్లూస్ టీంతోపాటు జాగిలాలతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. జాగిలాలు మృతదేహాలను వాసన చూశాక నేరుగా హతుడి కుమారుల ఇళ్లతోపాటు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి ఆగిపోయాయి. పోలీసులు వెంటనే అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించినట్లు తెలిసింది.

బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు–	05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
ఎంటీయూ1001 రకం	1550	1350
వ్యాపారస్థులు(పాతవి)	1238	1028
పల్లికాయ	4790	4300
కందులు	4016	4016
పెసర్లు	4890	4890
మినుములు	4220	4021
అలుచందలు(నల్లవి)	4949	4949
శనిగలు	4911	4911
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5030	4650
మిర్చి(క్వింటాల్)		
తేజ	8400	5000
తాలు	3000	1500

పాడి-పంట

మామిడిలో సస్యరక్షణ చర్యలు

- మొగ్గదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు
- చీడపీడల యాజమాన్యం



తొర్రూరు ఉద్యానశాఖ అధికారి, రాకేష్



మామిడితోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి

చెన్నారావుపేట(నర్సంపేట): మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు పాటిస్తే ఆశించిన మేరకు పూత, కాత వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం మామిడి మొగ్గ దశలో ఉంది. ఈ స్థితిలో మామిడిలో అధికంగా సస్యరక్షణ చర్యలు పాటించాలి. పూత, కాత నిలిచేలా యాజమాన్య పద్ధతులను పాటించాలి. డ్రిప్ ఇరిగేషన్ వినియోగించడం ద్వారా తగిన స్థాయిలో నీరు చెట్లకు చేరి అధిక, నాణ్యమైన దిగుబడి వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుత తరుణంలో మామిడి తోటల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తొర్రూరు ఉద్యానశాఖ అధికారి రాకేష్ పలు సూచనలు చేశారు.

తెగుళ్ల నివారణ..

ప్రస్తుతం మొగ్గ దశలో ఉన్న తోటల్లో క్లోరిపైరిపాస్, నీటిలో కరిగే గంధకం మూడు గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. దీంతో తేనె మంచు పురుగు, బూడిద తెగులు రాకుండా నివారణ చేసుకోవచ్చు. మొగ్గ తొందరగా విచ్చుకోవడానికి పూత కాడ పొడవునా పెరగడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొగ్గ త్వరగా పగిలి పూత వచ్చే అవకాశం ఉంటుంది. జూన్, జూలై మాసాలలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఎరువులు వేయలేక పోయిన వారు, పిందెదశలో అరకిలో యూరియా, అరకిలో పొటాష్ ఎరువులను వేసుకోవాలి. నీటి వసతి లేని వారు పింద దశలో ఒక శాతం యూరియా ద్రావణాన్ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. పూత ఆలస్యమైన తోటల్లో కాయ పెరుగుదల దశలో తప్పని సరిగా డ్రిప్ ద్వారా నీరు పెట్టుకోవాలి. సాగునీటి సౌకర్యంలేని వర్షాధారపు తోటల్లో పెరుగుతున్న పిందలు, కాయలపై ఒకశాతం యూరియా(10 గ్రాములు లీటరు నీటికి) పిచికారీ చేయాలి.

యాజమాన్య పద్ధతులు..

పూత దశలో బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2మి.లీ లేదా బెల్‌టాన్ 1 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పూత ఆలస్యంగా వచ్చినప్పుడు కాయ పెరుగుదల దశలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండి పొడి వాతావరణం ఎక్కువగా ఉంటుంది.



పూతతో మామిడిచెట్టు

రసంపీల్చే తామర, నల్లి పురుగులు ఎక్కువగా ఆశించి నష్టపరిచే అవకాశముంది. తేనె మంచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా స్పైనోసోడ్(ట్రేసర్) 0.3 మి.లీ లేదా థయోమిక్సమ్(అక్టర) 0.3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నల్లి నివారణకు లీటరు నీటికి డైకోఫాల్ 2.5 మి.లీ లేదా1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఆరుతడి పంటలపై రైతుల మక్కువ

మొక్కజొన్న, మినుములు, వేరుశనగ పంటల సాగు

రాయపర్తి(పాలకుర్తి): ఖరీఫ్‌లో వచ్చిన లోటును రబీలో పూడ్చుకుందామని రైతులు ఆరుతడి పంటలపై మక్కువ చూపుతున్నారు. జిల్లావ్యాప్తంగా పత్తి పంట తొలగించి దాని స్థానంలో మొక్కజొన్న, మినుములు, వేరుశనగ పంటలను సాగు చేస్తున్నారు. గతంలో ఖరీఫ్ సీజన్‌లో వేసిన పత్తిపంటను రబీలోను కొనసాగించేవారు. కానీ ఈసారి అకాల వర్షాలు, గులాబీపురుగు తదితర చీడపీడల వల్ల కనీసం ఎకరాకు 4 క్వింటాల పత్తి దిగుబడి రాలేదు. దీంతో పెట్టిన పెట్టుబడిలు రాక రైతులు అప్పుల ఊబీలో కూరుకుపోయారు. దీంతో విసుగెత్తి న రైతులు ఉన్న కొద్దిపాటి నీటిని సద్వినియోగం చేసుకుని ఆరుతడి పంటలను సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధికలాభాలు పొందవచ్చేనే ఆలోచనకు తోడు విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందించడంతో రైతులు ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పంటలు ఏపుగా పెరిగాయి.



మొక్కజొన్న పంటలో గుంటుక తోలుతున్న రైతు

భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

వరంగల్ వాతావరణం

గరిష్టం కనిష్టం

30.0°/15.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్




మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

హలో సాక్షి..
భూపాలపల్లి : 9603507878
భూపాలపల్లి అర్బన్: 9533728871
భూపాలపల్లి రూరల్: 9848934476
కోల్‌బెల్ట్ 9440847165
చిట్యాల 9705346391
రేగొండ 9866962441
మొగుళ్లపల్లి 9603143228
టేకుమట్ల 9949965364
గణపురం 9866754739



ప్రమాదకరంగా గొయ్యి



భూపాలపల్లి అర్బన్: జిల్లా కలెక్టరేట్ సమీపంలోని జాతీయ రహదారి పక్కనే ప్రమాదకరమైన గొయ్యి ఏర్పడింది. నిత్యం వాహనాల రద్దీ ఉండే ఈ రహదారికి అనుకొని ఏర్పడి గొయ్యిని పూడ్చడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

–పంపినవారు. విష్ణువర్ధన్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9533728871

పోచమ్మ గుడికి దారేది?

- నాలుగు గ్రామాల ఇలవేల్పుకు కష్టకాలం
- పట్టించుకోని పాలకులు

భూపాలపల్లి అర్బన్:

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామ సమీపంలో ఉన్న పోచమ్మగుడికి వెళ్లేందుకు సరైన దారి లేదు. జంగేడు, కాశీంపల్లి, వేశాలపల్లి, ఫకీరుగడ్డ గ్రామాల ప్రజలందరికీ ఈ ఒక్క గుడి మాత్రమే ఉంది. జంగేడు గ్రామం నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో పంట పొలాల మధ్య పెద్ద చెరువు సమీపంలో ఈ ఆలయం ఉంటుంది. అక్కడికి వెళ్లి మొక్కులు చెల్లించుకొని రావాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండు కిలోమీటర్ల పొడవునా దారి పూర్తిగా గుంతలమయమైంది. అంతేకాకుండా పెద్ద చెరువు మత్తడి నుంచి వచ్చే వరదకాలువ దారికి అడ్డంగా ఉంది. వర్షకాలం వస్తే గుడికి వెళ్లే పరిస్థితి ఉండడంలేదు. గత 60, 70 సంవత్సరాల నుంచి అనేక అవస్థలు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇబ్బందులు పడుతే అయినా ఇళ్లలో జరిగే ప్రతి శుభాకార్యానికి ఈ గుడికి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పీకర్ సిరికొండ మధుసూదనచారి స్పందించి దారి భాగుచేయించాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.



గుంతలమయంగా మారిన రోడ్డు, (ఇన్‌సెట్‌లో) పోచమ్మగుడి

లోకల్ వాయిస్

దోబీ ఘాట్లు నిర్మించాలి



భూపాలపల్లి అర్బన్: రజకులు బట్టలు ఉతికేందుకు స్థలం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో ఎక్కడ కుడా నీటి సౌకర్యం లేదు. దీంతో బట్టలు ఉతికేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నాం. పురపాలక శాఖ అధికారులు స్పందించి పట్టణంలో నాలుగు ప్రాంతాల్లో ప్రత్యేక స్థలాలు గుర్తించి దోబిగార్డులు ఏర్పాటు చేయాలి. దీనిపై స్పీకర్ సిరికొండ మధుసూదనచారి స్పందించాలి.

–ఒరుగంటి రామయ్య, భూపాలపల్లి

సంపూర్ణ స్వచ్ఛత అందరి హక్కు

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్

భూపాలపల్లి అర్బన్: సంపూర్ణ స్వచ్ఛత పాటించి ఆరోగ్యంగా ఉండటం అందరి హక్కు అని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్ అన్నారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సంపూర్ణ స్వచ్ఛతా, అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. జీవిత క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం వంటి వ్యాధుల నియంత్రణ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి, సీహెచ్‌ఓ రాజయ్య, హెచ్‌ఈ వెంకటేశ్వర్‌రాజు, హెచ్‌ఎస్ సీతల్‌సింగ్, హెచ్‌ఏ ప్రభాకర్, స్వాతి, రవీందర్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ మధుసూదన్

న్యాయం కోసం పట్టాదారుల ధర్నా

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

చిట్యాల: మండలంలోని జూకల్లు గ్రామానికి చెందిన పట్టాదారులు తమ పట్టా భూమిలో ఇతరులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ మంగళవారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు పసరగొండ మహేందర్, మండల కార్యదర్శి డాక్టరు వేమునూరి సదానందం మాట్లాడుతూ 1999లో గత ప్రభుత్వం 130 మంది నిరుపేదలకు 7ఎకరాల 10 గుంటల భూమిని నివేశన స్థలాల కింద పట్టాలిచ్చిందన్నారు. ఆ భూమిలో ఇతరులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించేందుకు అధికారులు, నాయకులు ప్రయత్నించడం పద్ధతి కాదన్నారు. జిల్లా కలెక్టర్, స్పీకర్ స్పందించి పట్టాదారులకు న్యాయం చేయాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొట్ల ఎలీషా, భూ సాధన కమిటీ సభ్యులు దొంతి రాంరెడ్డి, చాడ ఆనందరెడ్డి, ముడుతనపల్లి భద్రమ్మ, సూర మల్లయ్య, కుసుంబ రాజేశ్వర్‌రావు, గుర్రం రవీందర్, మహీనోద్దిన్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పట్టాదారులు

బిల్ట్ కార్మికులను ఆదుకోవాలి

వైస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

భూపాలపల్లి అర్బన్: జిల్లాలోని కమలాపూర్ బిల్ట్ కార్మికులు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. బిల్ట్ కార్మికులు 32నెలల నుంచి వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

10 జీపీఏ సాధించాలి

రేగొండ: పదో తరగతి విద్యార్థులు కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి 10 జీపీఏ సాధించాలని మండల విద్యాశాఖాకారి రవీందర్‌రావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, సర్పంచ్ మోడెం ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదవుతున్న విద్యార్థులకు రిటైర్డ్ టీచర్ సూర రాఘవులు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరికృష్ణ, ఉపాధ్యాయులు ఇంజపెల్లి భద్రయ్య, అనిల్, అంజయ్య, సుమిత్రాదేవి, పద్మజా, కుమార్, సుల్తానా, అనిల్‌కుమార్, సందీప్, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

నివేశన స్థలాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

చిట్యాల: డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం నివేశన స్థలాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు గొర్రె సాగర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో పట్టాలు ఇచ్చిన లబ్ధిదారుల భూమిని డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు కేటాయించడం పద్ధతి కాదన్నారు. చల్లగరిగెలో 102 మందికి, జూకల్లులో 130 మంది లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసేందుకే అధికారులు, పాలకులు ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. మండల ప్రధాన కార్యదర్శి పర్లపల్లి భద్రయ్య, రాహుల్ యువసేన జిల్లా అధ్యక్షుడు తోట సురేష్, మండల నాయకులు కొల్గూరి అశోక్, చాడ ఆనందరెడ్డి, మహేందర్, రవి, పెరుమాండ్ల రవీందర్, కైరిక శ్యాంరావు ఉన్నారు.

భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడిగా రాంరెడ్డి

చిట్యాల: మండల కేంద్రంలో మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు పున్నం రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కల్లెపు రాజూశ్వర్‌రావు హాజరై మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సీఆర్‌పల్లి గ్రామానికి చెందిన ఏలేటి రాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బొమ్మ శరత్, కార్యదర్శిగా తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా నర్ర కోటేశ్వర్‌రావు, యువ ప్రముఖ్‌గా రాయిని శ్రీనివాస్, సేంద్రియ వ్యవసాయ ప్రముఖ్‌గా బిల్ల సత్యనారాయణరెడ్డి, ఉప ప్రముఖ్‌గా మండల రాఘవ రెడ్డి ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి పాతూరి రవీందర్, మండల గౌరవ అధ్యక్షుడు కోడెల సమ్మయ్య తెలిపారు.

మొక్కల పెంపకాన్ని ప్రారంభించాలి

కమలాపూర్: అటవీ శాఖ ఆధ్వర్యంలో నెలకొల్పిన వన నర్సరీల్లో త్వరితగతిన మొక్కల పెంపకం ప్రారంభించాలని అటవీ శాఖ కన్జర్వేటర్ అక్బర్ సూచించారు. మండలంలోని ఉప్పల్‌లో నెలకొల్పిన వన నర్సరీని మంగళవారం ఆయన పరిశీలించారు. జూన్‌లో మొక్కలు పంపిణీ చేసేందుకు వీలుగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. డీఎఫ్‌ఓ అర్చన, ఎఫ్‌ఆర్‌ఓ మయూరి, ఎఫ్‌ఎస్‌ఓ బావుసింగ్, బీట్ ఆఫీసర్ వెంకన్న పాల్గొన్నారు.



వన నర్సరీని పరిశీలిస్తున్న అక్బర్

సీపీ బాట కమాండర్ లొంగుబాటు



వివరాలు వెల్లడిస్తున్న మానుకోట ఎస్పీ కోటిరెడ్డి, (సర్కిల్‌లో) లొంగిపోయిన ఎండీ.రషీద్

- అందులో మిగిలింది ఒక్కరే
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ రూరల్: సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి బాట దళం 19 మంది సభ్యులతో ఏర్పాటు కాగా ప్రస్తుతం మోకాళ్ల సమ్మయ్య అలియాస్ నూతన్ ఒక్కడే మిగిలాడని మహబూబాబాద్ ఎస్పీ ఎన్.కోటిరెడ్డి తెలిపారు. మహబూబాబాద్ మండలం గడ్డిగూడెంకు చెందిన సీపీ బాట దళ నాయకుడు ఎండీ.రషీద్ అలియాస్ వేణు మంగళవారం జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. ఈ సందర్భంగా మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ విలేకరులకు రషీద్ లొంగుబాటును చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టేకులపల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో 9 మంది చనిపోయారని, షేర్ మధును పట్టుకున్నామని, మిగతా వారు భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పట్టుబడ్డారని, ఎండీ రషీద్ లొంగిపోయాడని తెలిపారు. రషీద్ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దచంద్రన్న వర్గం సాయుధ దళంలో మూడేళ్లు పనిచేశారన్నారు. 2014లో పార్టీ ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లాలో దళాన్ని పంపి కార్యకలాపాలు నిర్వహించాలని చెప్పగా అతడు ఒక టాటా మ్యాజిక్ ఆటోలో 9 మంది సాయుధులతో వెళ్తుండగా పశ్చిమగోదావరి జిల్లాలోని బుట్టాయిగూడెం వద్ద పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. దీంతో రషీద్ 3 నెలలు జైలులో ఉండి విడుదలై ఆటో నడుపుకుంటూ ఇంటి వద్దే ఉంటున్నాడని, గత ఏడాది జూలైలో ఏర్పాటైన చంద్ర పుల్లారెడ్డి బాట దళంలో మహబూబాబాద్ ఏరియా కమాండర్‌గా పనిచేశాడు. టేకులపల్లి మండలంలోని మేళ్ల మడుగు అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ అనంతరం ఎండీ రషీద్ అలియాస్ వేణు తన వద్ద ఉన్న తుపాకీ, రౌండ్లను మోకాళ్ల సమ్మయ్యకు అప్పగించి జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ ఆంగోత్ నరేష్‌కుమార్, టౌన్ సీఐ జబ్బార్ పాల్గొన్నారు.

నేటి నుంచి టీ-20 క్రికెట్ ట్రోఫీ

- వారం రోజుల పాటు సందడి
- నాలుగు మైదానాల్లో పోటీలు

హసన్‌పర్తి: సౌత్ ఇండియా ఇంజినీరింగ్ కాలేజెస్ టీ–20 ఎస్సార్ చాంపియన్ క్రికెట్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలు ఈనెల 3 నుంచి 9 వరకు వారం రోజుల పాటు కొనసాగుతాయి. ఈ పోటీలకు సౌత్ ఇండియా(ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పుదిచ్చేరి, తెలంగాణ, ఒరిస్సా) నుంచి 46 జట్లు పాల్గొననున్నాయి. పోటీల కోసం నాలుగు మైదానాలు సిద్ధం చేశారు. వరంగల్ ఎస్సార్ కళాశాల ప్రాంగణంలో మూడు మైదానాలు, ఎస్సార్ ఐటీ, హైదరాబాద్‌లో మరొక గ్రౌండ్‌లో పోటీలు నిర్వహించనున్నారు.

హెచ్‌సీఏ అంపైర్లు...

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అంపైర్లు ఈ పోటీలకు వ్యవహరించనున్నారు. క్రీడాకారులు, అంపైర్లకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, టోర్నీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.

హాజరు కానున్న వివేక్..

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారుడు గడ్డం వివేక్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ మహేష్ తెలిపారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు.

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన

బంద్‌లో పాల్గొన్న ప్రైవేట్ వైద్యులు



ఎంజీఎం జంక్షన్ వద్ద ఆందోళన చేస్తున్న ఐఎంఏ ప్రతినిధులు

ఎంజీఎం: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ మెడికల్ కౌన్సిల్ బిల్లును లోక్‌సభలో అమోదించనున్న నేపథ్యంలో బిల్లును వ్యతిరేకిస్తూ ఐఎంఏ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం వరంగల్ ఐఎంఏ బ్రాంచి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్రైవేట్ వైద్యులు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓపీ సేవలను నిలిపివేసి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు కాకతీయ మెడికల్ కళాశాల నుంచి ఎంజీఎం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంజీఎం ఆస్పత్రి ఎదుట చేపట్టిన ఆందోళనలో ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సుదీప్, సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌ఎంసీ బిల్లు వల్ల ప్రైవేట్ మెడికల్ కళాశాల యాజమాన్యం యూజీ, పీజీ సీట్లలో వారి ఇష్టానుసారం ఫీజులు నిర్ణయించుకోవడమే కాకుండా 60 శాతం సీట్లను ప్రైవేట్ యాజమాన్యమే నింపుకోవడం జరుగుతుందన్నారు. ఈ బిల్లు వల్ల కేవలం ఐదు రాష్ట్రాల ప్రతినిధులను మాత్రమే నియమించడం వల్ల మిగిలిన రాష్ట్రాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతుందన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి లక్ష్మీనారాయణ, విజయ్‌చందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ప్రమీళ, సంధ్యారాణి, తాళ్ళ రవి, అశోక్‌రెడ్డి, చంద్రబాను, సుధాకర్‌రెడ్డి, అన్వర్‌మీయా, బందెల మోహన్‌రావు, ఆనంద్‌బోక్రె, సుదీర్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రవిది హత్యే

- కుమారుడు దాడి చేయడంతోనే మృతి
- నిర్ధారించిన పోలీసులు
- మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు విచారణ



రవి(ఫైల్)



రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు, బంధువులు

గణపురం(భూపాలపల్లి): కుటుంబ కలహాల్లో గాయపడి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందిన గడ్డం రవిది ముమ్మాటికీ హత్యేనని పోలీసులు నిర్ధారించారు. రవిని అతడి చిన్న కుమారుడు వినోద్ తలపై బీరు సీసాతో బలంగా కొట్టడంతోనే తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతు రవి మృతిచెందాడని తమ విచారణలో వెల్లడైనట్లు పోలీసులు వెల్లడించారు. రవి తండ్రి గడ్డం వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు ములుగు సీఐ మిన్నూరి సాయిరమణ వెల్లడించారు. సీఐ కథనం ప్రకారం డిసెంబర్ 31న రాత్రి రవి మద్యం తాగొచ్చి అతడి భార్య జమునతో గొడవకు దిగి, ఆమెపై కిరోసిన్ పోసేందుకు యత్నించాడు. రవి నుంచి తప్పించుకున్న జమున చిన్న కుమారుడు వినోద్‌కు ఫోన్ చేసింది. ఆవేశంతో వచ్చిన వినోద్ రవి తల పై బీరు సిసా గట్టిగా కొట్టడంతో రవి తీవ్రంగా గాయపడ్డాడు. ములుగు సివిల్ ఆస్పత్రికి రవిని తరలించి పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ రవి సోమవారం రాత్రి మృతి చెందాడని సీఐ తెలిపారు. రవి కుమారుడు వినోద్‌తో పాటు, భార్య జమునను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి..

రవిని హత్య చేసిన నిందితులను కఠిరంగా శిక్షించాలని మృతుడి బంధువులు, గ్రామస్తులు మంగళవారం ఆందోళనకు దిగారు. రవిని పథకం ప్రకారమే హత్య చేశారని ఆరోపించారు. వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించే వరకు కదిలేది లేదని ములుగు–పరకాల ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. దీంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న ఎస్సై యాకుబ్‌అలీ అక్కడికి చేరుకొని రవి కుమారుడిపై కేసు నమోదు చేశామని, విచారణ చేపట్టామని చెప్పడంతో వారు ఆందోళన విరమించారు. గణపురంలో రవి మృతదేహానికి అతడి పెద్ద కుమారుడు అంత్యక్రియలు నిర్వహించారు.

నాణ్యమైన పనిముట్లను పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): సింగరేణి యాజమాన్యం కార్మికులకు నాణ్యమైన పనిముట్లు పంపిణీ చేయాలని సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, బ్రాంచ్ కార్యదర్శి రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. ఏరియాలోని కేఎల్‌పీలో మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేఎల్‌పీలో మ్యాన్ వే కంప్యూటర్ సరిగా పని చేయకపోవడంతో ఇన్ అవుట్ మస్టర్లు పడటం లేదని దీంతో కార్మికులు నష్టపోతున్నారని ఆరోపించారు. కార్మికులకు నాణ్యమైన బాటా బూట్లు, పరికరాలు అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు హుస్సేన్, సిరంగి రాజయ్య, కుడుదుల శంకర్, ఎండీ రఫీ, నలువల రాజయ్య, ఎండీ రహీముద్దీన్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అసంక్రమిక వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రుతి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రుతి

టేకుమట్ల(భూపాలపల్లి): అసంక్రామిక వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇమ్యూనైజేషన్ విభాగం జిల్లా అధికారి డాక్టర్ శృతి అన్నారు. మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్తలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 4నుంచి– మే 5 వరకు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఎన్‌సీడీ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించనున్న నేపథ్యంలో ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని 30–65 మధ్య వయస్సుల వారు బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని సూచించారు. వెలిశాల ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం జనాభా 29, 999 ఉండగా, వీరిలో పురుషులు 5148కాగా, స్త్రీలు 5578, మొత్తం 10, 726 మందికి స్క్రీనింగ్ టెస్ట్‌లు చేయనున్నట్లు తెలిపారు. హెచ్‌ఏ సుదాకర్, హెచ్ఓలు క్రిష్ణారెడ్డి, సతీష్, ఏఎన్‌ఎంలు సంగీత పాల్గొన్నారు.

విధులు ఎగ్గొడుతున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవాలి

ఇన్‌చార్జి డీఈఓకు లక్ష్మీదేవిపేట గ్రామస్తులు ఫిర్యాదు



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

భూపాలపల్లి అర్బన్: జిల్లాలోని వెంకటాపురం మండలం లక్మిదేవిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పెండ్యాల సరేంద్రపై చర్య తీసుకోవాలని గ్రామస్తులు జిల్లా ఇన్‌చార్జి డీఈఓ శ్రీనివాస్‌రెడ్డికి మంగళవారం ఫిర్యాదు చేశారు. సరేంద్రం తన భార్య ఇందిర పేరుతో ఓ దిన పత్రికలో విలేకరిగా పనిచేస్తూ (సాక్షి కాదు) పాఠశాల విధులకు గైర్హాజరవుతున్నాడని ఆరోపించారు. నిత్యం పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పిల్లలకు పాఠాలు బోధించడం లేదన్నారు. పాఠశాలకు దాతలు బహూకరించిన కంప్యూటర్‌ను సైతం సరేంద్ర తీసుకెళ్లి స్వప్రయోజనాలకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. పత్రిక పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ ప్రైవేటు వ్యక్తుల విషయాల్లో జోక్యం చేసుకొని సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం నుంచి వేల రూపాయల జీతం తీసుకుంటూ విద్యార్థులకు కనీసం న్యాయం చేయని సరేంద్రపై చర్య తీసుకోవాలని కోరారు. టీచర్లు రియల్టర్లుగా, ఎల్‌ఐసీ ఏజెంట్లుగా, బిల్డర్స్‌గా అవతారమెత్తి వృత్తిని నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. సరేంద్రపై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసినా ఆ అధికారులను అతడు ప్రలోభాలకు గురి చేసి తప్పించుకున్నాడని, ఆయనపై చర్య తీసుకోకుంటే పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు సైతం ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు వెల్లడించారు. పాఠశాలకు దాతలు అప్పగించిన కంప్యూటర్‌ను ఇపించి విద్యార్థులకు న్యాయం చేయాలని, సరేంద్రపై వెంటనే చర్య తీసుకోవాలని గ్రామస్తులు సీహెచ్ రమాదేవి, ఎన్ మంజుల ఇన్‌చార్జి డీఈఓను కోరారు.

రైతులను మోసం చేయడానికే 24 గంటల కరెంట్

- టీపీసీసీ అధికార ప్రతినిధి గండ్ర వెంకటరమణారెడ్డి
- పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

మొగుళ్లపల్లి(భూపాలపల్లి): రైతులను మోసం చేయడానికే సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ప్రక్రియను తెరమీదకు తీసుకువచ్చారని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పోల్నేని రాజేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చినా ప్రయోజనం లేదన్నారు. గిట్టుబాటు ధర లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలున్న గ్రామాలను తెలుసుకొని స్పకర్ పల్లె నిద్ర చేయాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, మందకృష్ణను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. నర్సింగరావు, నరహరి వెంకట్‌రెడ్డి, సదయ్య, మాల్లారెడ్డి, బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి, పులి విప్లవరెడ్డి, మలహల్‌రావు, కుమార్, గుండారపు తిరుపతి, ముడుపు రవి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ములుగురూరల్: మండలంలోని మల్లంపల్లిలో మంగళవారం ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై సూర్యనారాయణ వివరాల ప్రకారం మల్లంపల్లికి చెందిన గుర్రాల అయిలయ్య (40) కొన్ని సంవత్సరాల క్రితం శాయంపేట మండలం సాధనపల్లి గ్రామం నుంచి మల్లంపల్లికి బతుదెరువు కోసం వచ్చి మిర్చి బండి ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయడిన అయిలయ్య ఇంటి వద్దే ఉంటున్నాడు. కుటుంబ పోషణ భారం కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు.

సంక్షిప్తం

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కాళేశ్వరం(మంథని): మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో పేకాట స్థావరం పైన పోలీసులు దాడి చేశారు. సోమవారం రాత్రి పోలీసులు దాడి చేయడంతో పేకాటరాయుళ్లు పరారైనట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. పరారీలో ఉన్న వాళ్లపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. సుమారు 20 మంది పేకాట ఆడుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. కొన్నేళ్లుగా కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో 'అందర్‌బాహర్' పేరుతో నిత్యం రూ.లక్షల్లో ఆట నడుస్తున్నట్లు సమాచారం. మహారాష్ట్రలోని నగరం, చింతలపల్లి, సిరొంచ, మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకర్గంలోని దేవులవాడ, రాపనపల్లి గ్రామాల నుంచి ఆటగాళ్లు ఇక్కడి వస్తున్నట్లు సమాచారం. పేకాట ఆడిన వ్యక్తుల సమాచారం తెలిసిందని, వారిపై చర్య తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ఈ పాస్ విధానంలోనే ఎరువులను విక్రయించాలి

గోవిందరావుపేట(ములుగు): ఫర్టిలైజర్ దుకాణాల నిర్వాహకులు ఈపాస్ మిషన్‌ల సాయంతోనే రైతులకు ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. మంగళవారం ఆమె మండలకేంద్రంలోని వంశీకృష్ణ ఫర్టిలైజర్ దుకాణంలో ఈపాస్ మిషన్‌ను పరిశీలించి, ఎరువుల కోసం వచ్చిన రైతులకు ఈ పాస్ మిషన్ బిల్లును అందించారు. మంగళవారం సాయంత్రం ఆమె మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి ఈ పాస్ యంత్రాల వినియోగాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ఎరువుల విక్రయంలో అవకతవకలు జరుగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు ఆధార్ నెంబర్ నమోదు చేసుకున్న తర్వాతే ఎరువులను విక్రయిస్తామన్నారు. ఈపాస్ అమలు చేయకుంటే లైసెన్సులను రద్దు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏటూరునాగారం ఏడీఏ మడికొండ శ్రీనాద్, టెక్నికల్ ఏఓ దేవేందర్‌రెడ్డి, ఏఈఓ ఉన్నారు.

టీఎన్జీఓస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేసీ

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ క్యాలెండర్‌ను మంగళవారం జేసీ అమయ్‌కుమార్, డీఆర్వో మోహన్‌లాల్ ఆవిష్కరించారు. అనంతరం టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు జేసీ శుభాకాంక్షలు తెలిపారు. జేసీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు నాణ్యమైన సేవలందించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం తెలంగాణ వసతిగృహ సంక్షేమాధికారుల సంఘం టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రాజేష్కన్నా, మంగతాయారు, శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీలు విఠేలేశ్వర్, మార్క వీరాంజనేయులు, మూజిబ్, శంకర్, స్పోర్ట్స్ సెక్రెటరీ పవన్‌బాబు, తెలంగాణ వసతిగృహ సంక్షేమాధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గాదె శ్రీనివాస్, రాజయ్య, కోశాధికారి రజిత పాల్గొన్నారు.

'యమ'జీవం



ఉన్నదంటే ఉన్నది..!

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఎంజీఎం ఆస్పత్రిలోని పలు విభాగాల పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులుంటే పరికరాలు ఉండవు. పరికరాలు ఉన్న విభాగంలో వైద్యులుండరు. ఈ పరిస్థితుల్లో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలందడం లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది నామమాత్రపు వైద్య సేవలతోనే సరిపెట్టుకుంటున్నారు.

ఎంజీఎంలో నామమాత్రంగా ఫిజియోథెరపీ

- విభాగంలో సంవత్సరాలుగా చేపట్టని నియామకాలు
- కాంట్రాక్టు ఫిజియోథెరపిస్టులతో అందని మెరుగైన వైద్యం
- తుప్పుపడుతున్న లక్షల రూపాయల పరికరాలు

ఎంజీఎం:

ఎంజీఎం ఆస్పత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి ప్రభుత్వం 10 ఫిజియోథెరపిస్టు పోస్టులను మంజూరు చేసింది. కానీ, ఈ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఒక రెగ్యులర్ ఫిజియోథెరపిస్టుతోపాటు మరో ఔట్‌సోర్సింగ్ ఫిజియోథెరపిస్టు మాత్రమే పనిచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరు సిబ్బందే విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. కాగా, రెగ్యులర్ ఫిజియోథెరపిస్టు సైతం నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విభాగం మూతపడుతుందని గ్రహించిన అప్పటి పరిపాలనాధికారులు ఉద్యోగ విరమణ చేసిన ఫిజియోథెరపిస్టునే రెండేళ్లపాటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. అయితే ఈ ఒప్పందం సైతం రెండేళ్ల క్రితం ముగిసింది. అదే వైద్యుడిని కాంట్రాక్టు పద్ధతిలో యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయిలో ఫిజియోథెరపిస్టులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందడం లేదు. అంతేకాకుండా ఈ విభాగానికి కేటాయించిన రూ.40 లక్షల విలువగల పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి.

అధ్వానంగా వైద్య సేవలు

వివిధ ప్రమాదాల్లో గాయపడినవారు, పక్షవాతంతో అవస్థలు పడుతున్న వారు, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆయా విభాగాల వైద్యులు అందించే చికిత్స, ఔషధాలతోపాటు ఫిజియోథెరపీ వైద్యం కూడా కీలకమే. అయితే ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టుల లేమితో రోగులకు నామమాత్రపు చికిత్సలు చేస్తున్నారు. ఈ విభాగానికి ప్రతి రోజు 150 నుంచి 200 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ఇద్దరు ఫిజియోథెరపిస్టులతోపాటు ఫిజియోథెరపీ విద్యార్థులు వీరికి చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా విభాగంలో అన్ని పరికరాలను సైతం ఉపయోగించుకోలేకపోతున్నారు. ఉన్నదంటే ఉన్నది అనే చందంగా తయారైంది ఫిజియోథెరపీ విభాగం పరిస్థితి.



తుప్పు పట్టిన పరికరాలు

సదరం సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం

ఎంజీఎం ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాల్లో ఫిజియోథెరపీ విభాగం కీలకం. సర్టిఫికెట్ పొందే వికలాంగులు వికలాంగత్వం కలిగా ఉన్నారా లేదా అని ఫిజియోథెరపీ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. ఫిజియోథెరపిస్టుల కొరతతో అసలు సర్టిఫికెట్ల మంజూరులో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా సిబ్బంది లేమితో వికలాంగులు ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభాగంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

పనుల్లో జాప్యం

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమయం దగ్గరపడుతున్నందున అభివృద్ధి పనులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి పనులపై ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఏ శాఖల పనులు ఎంత శాతం పూర్తయ్యాయి, ఇంకా కావాల్సిన పనుల వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో వేగం పెంచాలి

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆ శాఖ అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలను ఈఈ నిర్మలను అడిగారు. మరుగుదొడ్ల కోసం బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద పాస్టిక్ రెడీమేడ్ ట్యాయిలెట్లను ఎందుకు నిర్మించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. ప్రత్యామ్నాయంగా సెమీ జీఐ షీట్స్ మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. జాతరలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులే చాలా ప్రధానమని, పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ భూముల్లో అటవీ శాఖ అధికారులు మరుగుదొడ్లను నిర్మించడానికి అంగీకరించడం లేదని ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఎఫ్ఓతో మాట్లాడారు.

ఆర్అండ్‌బీ పనులపై..

ఆర్అండ్‌బీ పనులలపై కలెక్టర్ సమీక్షించారు. 350 మీటర్ల రాఘవపట్నం రోడ్డుకు బీటీ వేయాలని కలెక్టర్ సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు

రైతులకు సహకరించాలి

రైతుల భూముల్లో రోడ్డుకు ఆనుకుని ట్రంచ్ కొట్టొద్దని, ఐదు మీటర్ల దూరం వదిలేసి ట్రంచ్ కొట్టేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట ఉన్న రైతుల భూములను వ్యాపార సముదాయాల కోసం అద్దెకు ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ, శానిటేషన్, ట్రాన్స్‌కో, వైద్యశాఖ పనుల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొత్త స్థలంలో కూడా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల పనులపై ప్రత్యేకంగా వారం రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతరలో వైద్య సేవలు, క్యాంపుల ఏర్పాట్లపై డీఎంహెచ్ఓతో కలెక్టర్ చర్చించారు.

బ్లూ బుక్ తయారు చే

2018 జాతర అనంతరం పలు
బ్లూ బుక్ తయారు చేయాలని క
రైన ఇబ్బందులు, భవిష్యత్ జా
మేరకు ప్రణాళిక తయారు చేయ
ప్రతి శాఖ పనికి సంబంధించిన
బ్లూ బుక్‌పై తయారీ ఫిబ్రవరిలో
వేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్
కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఎఫ్ఓ
డీటీడీఓ మంకిడి ఎర్రయ్య, డీఎ

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీపీఓ చంద్రమౌళి అన్నారు. మేడారంలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. స్నానఘట్టాలపై చెత్తాచెదారం, పాకురు తొలగించేందుకు ముందుగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మేడారంలోని ఏ ఏ ప్రాంతాల్లో చెత్త సేకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగారు. భక్తులు, అధికారులు మెచ్చేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుబాహనొద్దీన్ ఉన్నారు.

పార్కింగ్ స్థలాలను

ఎస్ఎస్‌తాడ్వాయి: జాతరలో
జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ
మురళి మంగళవారం పరి
మేడారం వరకు అటవీశా
స్థలాలను వారు సందర్శించ
ఎస్పీ స్థానిక అధికారులకు త
పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు
వేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాల

మేడారం కళకళ

ఎస్ఎస్‌తాడ్వాయి: అభివృద్ధి పనులతో మేడారం కళకళలాడుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55 కోట్ల నిధులతో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిన్నామొన్నటి వరకు కుగ్రామంగా ఉన్న మేడారం ప్రస్తుతం పట్టణ శోభ సంతరించుకుంది.





స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్



సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాం



ం వద్దు



ే రోడ్డు నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు ్టపడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. ఈవిష ంపై కలెక్టర్ డీఎఫ్‌ఓ కిరణ్‌తో చర్చించారు. రిజర్వ్ రెస్టులో బీటీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ంచి అనుమతులు తీసుకోవాలని డీఎఫ్‌ఓ ిపారు. ఐదు కల్వర్టులను పూర్తి చేసి, అనుమతి ్చిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ ్నారు. పస్రా నుంచి మేడారం వరకు పవర్, పేపర్ ్చ్ వర్క్ పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు రించారు. జాతరలో బారికేడ్ల ఏర్పాట్లపై కలెక్ట ు అడిగి తెలుసుకున్నారు. చిలుకలగుట్ట నుంచి మ్మక్క ఆర్చ్ వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని క్టర్ అధికారులతో చర్చించారు.

యాలి

అభివృద్ధి పనులపై ఆయశాఖల అధికారులు లెక్టర్ సూచించారు. జాతరలో భక్తులకు ఎదు తరలో పనులపై అధికారులు తమ ఆలోచనల ాలని పేర్కొన్నారు. దీంతోపాటు జాతరలో ఫొటోలను కూడా తీయాలని వివరించారు. ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమా ్ తెలిపారు. పీఓ చక్రధర్‌రావు, ములుగు సబ్ రవికిరణ్, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, ంహెచ్‌ఓ అలెం అప్పయ్య పాల్గొన్నారు.

ం పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

పార్కింగ్ స్థలాలను జయశంకర్ భూపాలపల్లి మహేంద్రనాయక్, వరంగల్ అడిషనల్ డీసీపీ శీలించారు. వెంగ్లాపూర్ నుంచి మొదలుకుని ు, పోలీసు శాఖ సిద్ధం చేస్తున్న పార్కింగ్ ారు. పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అడిషనల్ ిగిన సూచనలు చేశారు. విశాలమైన ప్రదేశాల్లో చేస్తున్నట్లు తెలిపారు. ములుగు డీఎస్పీ రాఘ ాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఉన్నారు.



ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించిన గదులు



ాప్లెక్స్, నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్



నిర్మాణమవుతున్న ఆర్టీ

మేడారంలో నిర్మిస్తున్న ట్రైబల్ మ్యూజియం



మేడారంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కోటి రూపాయలతో ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో చేపట్టిన మ్యూజియం పనులు 75 శాతం పూర్తికావొచ్చాయి. సంవత్సరాలుగా కొనసాగుతున్న మ్యూజియం పనులు ఓ కొలిక్కి రావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల పనిముట్లు, గిరిజన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆనవాళ్లను మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ మ్యూజియంగా అధికారులు నామకరణం చేశారు.

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- రూ. కోటితో పనులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న ఐటీడీఏ బృందం
- గిరిజన వస్తువుల సేకరణ షురూ


ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఏటూరునాగారం:

పూర్వ కాలంలో గిరిజనులు వాడిన పనిముట్లు, దేవతల ప్రతిమలు, కట్టెతో తయారు చేసుకున్న సామగ్రిని సేకరించేందుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏజెన్సీ గ్రామాల్లో పర్యటిస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ సెంట్రల్ గిరిజన మ్యూజీఎం కీపర్‌గా పనిచేస్తున్న శంకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ డీటీపీ ఆపరేటర్ పెనక ప్రభాకర్, హైదరాబాద్ మ్యూజియానికి చెందిన రామకృష్ణ పది రోజుల నుంచి ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో తిరిగి ప్రత్యేకంగా తయారు చేసిన గిరిజన సామగ్రిని సేకరించారు. మరో 20 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక సామగ్రిని కూడా సేకరించనున్నారు. జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనుంది. జాతర ప్రారంభంలోపే మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు.

కమిటీ ఏర్పాటు..


మ్యూజియంలో ఎలాంటి వస్తువులు, ఏ విధంగా అమర్చాలనే విధివిధానాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. మ్యూజియానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ మురళి, వైస్ చైర్మన్‌గా ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు, కన్వీనర్‌గా హైదరాబాద్ మ్యూజియం క్యూరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్టు చైర్మన్ కాక లింగయ్య వ్యవహరిస్తారు. వీరి అనుమతితోనే మ్యూజియంలో గిరిజన సంస్కృతీసంప్రదాయాలను చూపించే వస్తువులు నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకోసం రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి.



బుట్ట



వస్తువులను సేకరిస్తున్న అధికారులు



పప్పు దినుసులు దంచుకునే రోలు





ఇప్పపువ్వు బుట్ట



కొడవలి

రోకళ్లు



వస్తువులను కొనుగోలు చేస్తున్న అధికారులు



డోలు



దేవతల పడగ

నిధుల మంజూరు ఇలా..

గిరిజనుల వస్తువుల సేకరణకు	రూ. 3 లక్షలు
గిరిజనులకు కళాకృతుల ఏర్పాటు	రూ. 17.50 లక్షలు
దేవతల ప్రతిమల ఏర్పాటుకు	రూ. 50 వేలు
కళారూపాల చిత్రాలకు	రూ.1.25 లక్షలు
ఫొటో ఎగ్జిబిషన్‌కు	రూ.1 లక్షలు
ఆడియో, వీడియో చరిత్ర	రూ. 50 వేలు
జాతర ప్రాముఖ్యతను వివరించే పుస్తకం	రూ. 50 వేలు
గ్యాలర్స్, షోకేజ్‌ల ఏర్పాటుకు	రూ.4.75 లక్షలు
రవాణా ఖర్చులకు	రూ. 1 లక్ష



భూపతిపూర్ గిరిజనులతో మ్యూజియం వస్తువుల సేకరణ బృందం

సమాచారం

నేడు ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌ల ప్రారంభం

కాజీపేట అర్బన్: కాజీపేటలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో 1.5కోట్ల నిధులతో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీ ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌లు, ల్యాబ్‌లు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు నిట్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు ప్రారంభించనున్నట్లు నిట్ పీఆర్వో రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక విద్యను భోదించే కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అధ్యాపకులకు భోదనలో అత్యాధునిక మెళకువలు అందించేందుకు రెండు సంవత్సరాల క్రితం నిట్‌లో ఎలక్ట్రానిక్స్, ఐసీటీ అకాడమీని ప్రారంభించారు. నిట్ డైరెక్టర్ చీఫ్ ప్యాటర్న్‌గా వ్యవహరిస్తూ ఏకకాలంలో 250 మంది అభ్యర్థులు భోదనను అందించేందుకు 1.5 కోట్లతో అత్యాధునిక క్లాస్‌రూంలు, ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. నిట్‌లోని ఐసీటీ అకాడమీ ద్వారా రాబోయే రోజుల్లో ఐఐటీ రూర్‌కీ, జబల్‌పూర్, నిట్‌పాట్న, ఎంఎన్‌ఐటీ జైపూర్‌లోని అద్యాపకులకు సేవలందించనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 నూతన సంవత్సర డైరీని బుధవారం ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు హన్మకొండ సహకారనగర్ (హంటర్ రోడ్డు)లోని విష్ణుప్రియ గార్డెన్‌లో జరగనున్న విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సభలో 2018 డైరీని ఆవిష్కరించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

6న జెడ్పీ సర్వసభ్య సమావేశం

హన్మకొండ: జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6న జరగనుందని జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎస్.విజయ్‌గోపాల్ తెలిపారు. హన్మకొండలోని జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో 6న ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

జనగామలో నకిలీ నోట్లు



జిల్లా కేంద్రం అడ్డాగా దందా

- రూ.2 వేలు, రూ.500 నోట్ల తయారీ
- పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి కరెన్సీ పేపర్?
- సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసుల విచారణ

జనగామ: కష్టపడకుండా రూ.కోట్లు సంపాదించాలనే అత్యాశతో కొంతమంది నకిలీ నోట్ల వ్యాపారాన్ని ఎంచుకుంటున్నారు. పెద్ద నోట్ల రద్దు (డీమానిటైజేషన్) తర్వాత కొత్తగా వచ్చిన రూ.2 వేల నోటు తయారీపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. టెక్నాలజీని ఆసరాగా చేసుకుని నకిలీ నోట్లను తయారు చేస్తూ జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాల పరిధిలో బ్రోకర్లను నియమించుకుని నకిలీ నోట్ల చెలామణి చేస్తున్నట్లు సమాచారం. అసలు రూ.30 వేలు ఇస్తే దొంగ నోట్లు రూ.లక్ష ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తీగ లాగితే డొంక కదిలినట్టుగా ఒక్కో విషయం బయటకు వస్తోంది.

జనగామ జిల్లా కేంద్రంగా నకిలీ నోట్ల చెలామణి సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రహస్య ప్రదేశంలో కంప్యూటర్, ప్రింటర్లు, స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసుకుని రూ.2 వేలు, రూ.500 నకిలీ నోట్లు తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. నకిలీ నోట్లను తయారీకి అవసరమయ్యే పేపర్‌ను హైదరాబాద్‌కు చెందిన ఏజెంట్ల ద్వారా తెప్పించుకున్నారు. ఈ పేపర్ పాకిస్తా న్, బంగ్లాదేశ్ నుంచి రవాణా చేసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెండు వైపులా అచ్చు వేయగలిగే వారికే నకిలీ నోట్ల తయారీ సాధ్యమవుతుందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

రాత్రి సమయంలోనే ముద్రణ..

జనగామ వ్యక్తులతోపాటు హైదరాబాద్, ఉమ్మడి జిల్లాలోని భూపాలపల్లి, వరంగల్‌కు చెందిన కొంత మంది ముఠాగా ఏర్పడి జిల్లా కేంద్రంగా నకిలీ నోట్లు చెలామణి చేస్తున్నారనే అనుమానం కలుగుతోంది. కేవలం రాత్రి సమయంలోనే నోట్లను ముద్రిస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా ముద్రించిన నోట్లను మార్కెట్‌లో చెలామణి అయ్యేలా పక్కా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతోపాటు మండల, గ్రామాల్లోని పలువురు వ్యక్తులను పరిచయం చేసుకుని ఒకటికి ఏడు రెట్లు డబ్బులు ఇస్తామని ఎరచూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

పోలీసుల అదుపులో ముగ్గురు?



నకిలీ నోటు మార్చిన వ్యక్తి కారు వివరాలను సీసీ ఫుటేజును పరిశీలిస్తున్న జనగామ ఎస్సై పరమేశ్వర్

నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న ముగ్గురిని జనగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గత నెల 28న జిల్లా కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు రూ.2 వేల నకిలీ నోటుతో సరుకులను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. సదరు వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీ పుటేజుల ఆధారంగా విచారణ కొనసాగించారు. కారులో ఎవరు వచ్చారనే కోణంలో వివరాలు సేకరించారు. రెండు రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులతో పాటు రెండు కార్లు, కంప్యూటర్, ప్రింటర్, స్కానర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఇద్దరు వ్యక్తులు జనగామకు చెందిన వారు కాగా.. మరో వ్యక్తి అడ్రస్ తెలియాల్సి ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. కాగా, డీమానిటైజేషన్ సమయంలో జనగామకు చెందిన ఇద్దరు వ్యక్తుల ప్రమేయం సంచలనం కలిగించింది. ఒకరిని భూపాలపల్లి, మరొకరిని హైదరాబాద్ పోలీసులు పట్టుకుపోయిన విషయం అందరికి తెలిసిందే. ఎక్కడ నకిలీ నోట్ల ముఠా పట్టుబడినా జనగామ పేరు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది.

విచారణ చేస్తున్నాం



గత నెల జిల్లా కేంద్రంలో రూ.2 వేల దొంగ నోటు వచ్చిన సంఘటనలో కేసు నమోదు చేసినం. దీనిపై విచారణ కొనసాగిస్తున్నాం. ఇప్పటి వరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదు. దొంగ నోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై ఆరా తీస్తున్నాం.

– బాపురెడ్డి, ఏసీపీ, జనగామ

కేయూ విద్యార్థుల ఆందోళన

- పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని డిమాండ్
- సమావేశం అనంతరం వాయిదా వేసిన అధికారులు
- 17నుంచి మళ్లీ పరీక్షలు



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం పలు పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ విద్యార్థులు పరిపాలనా భవనంలో వీసీ చాంబర్‌వద్ద ఆందోళనకు దిగి ధర్నా చేశారు. సిలబస్ పూర్తికానందునా మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 5నుంచి జరగబోయే వాటిని వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. పరీక్షలు నిర్వహిస్తే తాము బహిష్కరిస్తామని హెచ్చరించారు. ధర్నాలో పీడీఎస్‌యూ కేయూ ఇన్‌చార్జి సూత్రపు అనిల్, బాధ్యులు వెంకటరెడ్డి, సంపత్, ఉపేందర్, రంజిత్, సాయి, సౌజన్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలతో సమావేశం..

విద్యార్థుల ఆందోళనతో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో యూనివర్సిటీ అధికారులు ప్రిన్సిపాల్స్, హెచ్‌ఓడీలతో, పరీక్షల నియంత్రణాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదావేయాలని నిర్ణయించారు. ఈనెల 17నుంచి పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నామని పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి వెల్లడించారు.

కేయూ ముచ్చట్లు

ఉద్యోగాల కోసం ఉద్యమించాలి

ఓయూ ప్రొఫెసర్ ఖాసీం



సభలో అభివాదం చేస్తున్న ఓయూ ప్రొఫెసర్ ఖాసీం తదితరులు

కేయూ క్యాంపస్: ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఉద్యమించాలని ఓయూ ప్రొఫెసర్ ఖాసీం పిలుపునిచ్చారు. ఉద్యోగాల సాధన పోరాట యాత్ర గత నెల 27న హైదరాబాద్‌లో ప్రారంభం కాగా మంగళవారం కాకతీయ యూనివర్సిటీకి చేరుకుంది. ఈ సందర్భంగా ముగింపు బహిరంగ సభ నిర్వహించేందుకు వామపక్ష విద్యార్థి యువజన సంఘాల బాధ్యులు ఉపక్రమించారు. సభకు కేయూ వీసీ అనుమతి ఇవ్వకపోవడంతో పాటు పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కేయూలోని ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలోని వేపచెట్టు కింద ఖాసీం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలల్లోనూ అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అంతేగాకుండా అందులో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లకు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నేటికి రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి జీఓ తీసుకురాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యమించే వారిగొంతు నొక్కాలని చూస్తుందన్నారు. నిరుద్యోగ విద్యార్థి, యువజన సంఘాలు ఉద్యోగ నియామకాలు జరపాలని పోరాడుతున్నారని, కేయూలో కనీసం సభ నిర్వహించేందుకు కూడా వీసీ, రిజిస్ట్రార్‌లు అనుమతించకపోవటం గర్హనీయమన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తోందని ఖాసీం విమర్శించారు. తెలంగాణ సాధించుకున్న సందర్భంలోనే రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేసి నిప్పులాంటి చైర్మన్‌ను నియమిస్తామని, రాష్ట్రంలోని ఒక లక్షా 7వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు 10 వేల ఖాళీలనే భర్తీ చేశారని.. మిగతా పోస్టులు ఎప్పుడు భర్తీచేస్తారని ప్రశ్నించారు. ఈ సభలో పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఖాళీలతో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నియంతలా వ్యవహరించిన ప్రభుత్వాలకు ఏ గతిపట్టిందో రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి అదే గతి పట్టనుందన్నారు. డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె.విజయ్‌కుమార్, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర కార్యదర్శి రవి, ఏఐఎస్‌ఎఫ్ కార్యదర్శి శివ రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి కె.రమేష్, ఏఐఎస్‌బీ ఉపాధ్యక్షుడు హకీంనవీద్, టీవైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఫణికర మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు దొగ్గెల తిరుపతి, దుర్గం సారయ్య, చిరంజీవి, నాగార్జున, క్రాంతి, నరేశ్, చందు, వెంకట్, వీరభద్రం, నరేష్, చందు, రాజేష్, నర్సింగరావు, రాజేంద్రప్రసాద్, నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



పంచ్ పడితే పతకమే!



- ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు


సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కొని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

- ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.
- మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.
- వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



అందని ద్రాక్ష!

ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.



జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి..

భూపాలపల్లి అర్బన్: ఈ నెల 6, 7వ తేదీలో కాకతీయ యూనివర్సిటీలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సొత్కు ప్రవీణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో నాయకులు మంగళవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎంజాల రాజేందర్, అజయ్, సతీష్, సుమన్, నితిన్, తిరుపతి, శేఖర్, సుమన్, కిరణ్‌లు పాల్గొన్నారు.

అర్హులకే డబుల్ ఇళ్లు కేటాయించాలి.

టేకుమట్ల: అర్హులైన వారికి కాకుండా అనర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించారని ఆరోపిస్తూ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో గ్రామస్తులు చేస్తున్న ధర్నా మంగళవారానికి 12 వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళికి కలెక్టర్ కార్యాలయంలో గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. శాంతి యుతంగా ధర్నా చేస్తున్న వారిపై డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులు మంగళవారం దాడి చేసి, దుర్భాషలాడుతూ టెంటును కూల్చి నానా హంగామా చేసి భయానక వాతావరణాన్ని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, భూపెల్లి రవి, ఓదెలు, చేరాలు, మల్లయ్య, రాజయ్య, రవిందర్, రామస్వామి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డీసీఎం డ్రైవర్స్, ఓనర్స్ కమిటీ

భూపాలపల్లి రూరల్: జయశంకర్ భూపాలపల్లిజిల్లా డీసీఎం, టాటాఏస్ ఓనర్స్, డ్రైవర్స్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సంఘం అధ్యక్షుడు భుక్యా మొగిలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా మేదరి రఘుపతి, కార్యదర్శిగా భుక్యా సమ్మయ్య, కోశాధికారిగా తణుకు ధనుంజయ్, కార్యవర్గ సభ్యులుగా కట్లస్వామి, చిగురు సురేష్, కల్లెపల్లి మల్లేష్, అముదాల శ్రీనివాస్ ఎన్నికయ్యారన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

రేగొండ: మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అల్లం సాంబయ్య కుటుంబాన్ని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించి ఓదార్చారు. సాంబయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హింగె మహేందర్, చెన్నాపురం సర్పంచ్ రమేష్, బండి దేవేందర్, చంద్రారెడ్డి, మొగిలిగౌడ్, విష్ణు, దినేష్, శంకర్, తిరుపతి, చందర్, రాజేష్, గోపీ తదితరులు ఉన్నారు.

తుప్పపడుతున్న వాహనాలు



భూపాలపల్లి అర్బన్: అక్రమంగా గుడుంబా, బెల్లం రవాణా చేస్తూ పట్టుబడిన వాహనాలు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో తుప్పుపట్టిపోతున్నాయి. వీటిపై ఉన్న కేసులను రద్దు చేసి వేలం పాట నిర్వహించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

న్యూస్ బాక్స్

పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీల నియామకం

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం, వేములపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మాత రాసి శ్రీధర్, చిలుకమారి సదానందం, పోలు నాగరాజును పీఆర్‌టీయూ–టీఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుభాకర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పూలే జయంతి వేడుకలు

భూపాలపల్లి అర్బన్: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నేడు (బుధవారం) జిల్లా కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదుగుల భద్రయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

గణపురం ఎంఈఓ సురేందర్



గణపురం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నమ ఎంఈఓ, ఉపాధ్యాయులు



టేకుమట్ల: డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

గణపురం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన వంతుగా కృషి చేయాలని గణపురం ఎంఈఓ చిలువేరు సురేందర్ అన్నారు. పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోతర్ల సతీష్, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వై మంజుల, శ్యాంసుందర్ రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు అచ్చ సుదర్శన్, అమ్జద్, పోతరాజు రాజేందర్, నర్సింహాచారి, బోనాల రాజమౌళి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) 2018 క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు బిక్షపతి, విజయకుమార్, వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, కుమారస్వామి, మండల నాయకులు రామకృష్ణ, రవీందర్, నర్సింహాచారి, సూర్యకిరణ్, ఓదెలు, రాములు పాల్గొన్నారు..

ఎస్‌టీయూ డైరీ ఆవిష్కరణ

టేకుమట్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌టీయూ డైరీ, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాన్ని ఎస్‌టీయూ నాయకులు ఆవిష్కరించారు. ఎస్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.ప్రవీణ్, మండల విద్యాధికారి ఉప్పు సదాశివరావు, ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, గణేష్, ఉపాధ్యాయులు సత్యాదేవి, నీలిమారెడ్డి, రుద్రమదేవి, కరుణశ్రీ, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



టాటా వినోద్‌కుమార్, ఎంవీటీసీ, భూపాలపల్లి
అంశం: గని కార్మికులకు శిక్షణ

కోల్‌బెల్ట్:

ప్రశ్న: వీటీసీలో ఎవరికి శిక్షణను ఇస్తారు?

జవాబు: గనుల వృత్తి శిక్షణ కేంద్రం (వీటీసీ)లో సింగరేణి సంస్థలో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్, సూపర్ వైజర్స్, పలు కేటగిరీలకు చెందిన కార్మికులకు శిక్షణ నిర్వహిస్తాం.

ప్రశ్న: అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఇస్తారా?

జవాబు: అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్ పరీక్షల అనంతరం వారు చేస్తున్న ఉద్యోగానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుంది.

ప్రశ్న: శిక్షణ ఎలా ఉపకరిస్తుంది?

జవాబు: సింగరేణి పరిశ్రమలో గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో పని స్థలాల్లో గుర్తించాల్సిన అంశాలు, జాగ్రత్తలు, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. విధుల నిర్వహణలో ఉపకరిస్తుంది.

ప్రశ్న: ఇంకా ఎటువంటి కార్యక్రమాలు చేపడతారు?

జవాబు: సింగరేణి పరిశ్రమ పట్ల ఇతర ప్రజలకు, పాఠశాల స్థాయి విద్యార్థులకు అవగాహన కల్పించటం కోసం త్వరలో ఏరియా జనరల్ మేనేజర్ సహకారంతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టుటకు చర్యలు తీసుకుంటాం.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

ఏఎస్పీ కటంగూర్ రాంనర్సింహారెడ్డి



ఏఎస్పీని సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్ తదితరులు

టేకుమట్ల: మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం గ్రామస్తులు ఏఎస్పీ కటంగూర్ రాంనర్సింహారెడ్డిని ఘనంగా సన్మానించారు. సుమారు 500మంది కోలాట, డప్పు కళాకారులు ఊరేగింపుగా కదిలారు. ఆయన మాట్లాడుతూ సోదరుడి పేరిట నెలకొల్పిన కటంగూర్ సురేష్‌రెడ్డి స్మారక ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎవరికి ఎలాంటి సాయం కావాలన్నా చేసేందుకు తాము న్నామన్నారు. ట్రస్టు నెలకొల్పి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో పర్యటిస్తూ ప్రజలకు సామాజిక అంశాలతో పాటు ఉపాధి కల్పనలో సేవ చేస్తామన్నారు. ఇకపై ప్రజలతో మమేకమౌతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల లింగయ్య, జానపద కళాకారుల మండల అధ్యక్షురాలు పొలాల సౌభాగ్యలక్ష్మి , మండల ప్రధాన కార్యదర్శి భూపెల్లి విజయ, దొడ్డ మల్లికార్జున్, పొల్సాని దేవేందర్‌రావు, గ్రామ ప్రజలు, కళాకారులు ఆయన్ని ఘనంగా సన్మానించారు.

అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో ఉపవాస దీక్షలను చేపట్టారు. నాయకులు అంబాల చంద్రమౌళి, రేనుకుంట్ల కొమురయ్య, మొలుగూరి రవీందర్, కోలేపాక రవీందర్, సుమన్, సురేష్, రవి, చందర్, సత్యనారాయణ, బట్టు విజయ్, అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

రేగొండ: పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్యాల పెద్ద రవి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతు ఈ నెల 3న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని టీఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట జూపాక రమేష్, బొట్ల రాజు, శ్రవణ్, నగేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై కళాజాత

టేకుమట్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని గ్రామాల్లో మరుదొడ్లను నిర్మించుకుని స్వచ్ఛ భారత్ పథకాన్ని విజయవంతం చేయాలని మండలంలోని రామకిష్టాపూర్(టి) గ్రామంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కళాజాతలో కళాకారులు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ల స్వరూప, ఎంపీపీ స్నేహలత, ఈవోపీఆర్డీ దామోదర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ

గణపురం: గణపురం మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని చెల్పూరు గ్రామంలో జరిగిన మండల ఆర్యవైశ్య సంఘం సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గర్రెపెల్లి శివశంకర్, మండల అధ్యక్షుడిగా ఐత రమేష్, ప్రధాన కార్యదర్శిగా సూర్యదేవర కార్తీక్, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి వెంకటేశ్వర్లు, బుస్సా రాంచంద్రామూర్తి ఎన్నికయ్యారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\lfloor B = \lfloor B$ (ఉమ్మడి కోణం)

$\lfloor BQP = \lfloor BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ గమనిక: ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90⁰ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం

AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



10th Class Special

మ్యాథమెటిక్స్ (తె.మీ.)

జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీసిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. (∵$13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి

i) pc= ab,


ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\lfloor B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ.,

$AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: ***(AP TET - 2015)***

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive


8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





క్రీడానైపుణ్యం పెంపొందించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ భాస్కరన్

ఎస్పీ భాస్కరన్

కాటారం: విద్యార్థులు క్రీడా నైపుణ్యతను పెంపొందించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలని జిల్లా ఎస్పీ భాస్కరన్ విద్యార్థులకు సూచించారు. కాటారం సబ్ డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ సమ్మేళనంలో భాగంగా మండలంలోని మేడిపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు క్రీడాసామగ్రితో పాటు క్రీడా దుస్తులు, బూట్లు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. పుస్తకాలు చదివిన దానికంటే రెట్టింపు పరిజ్ఞానం క్రీడలతో సమకూరు తుందని పేర్కొన్నారు. డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు మాట్లా డుతూ యువత పెడదారి పట్టకుండా సరైన మార్గాన్ని ఎంచు కొని జీవితంలో స్థిరపడాలన్నారు. యువతలో మార్పు తీసు కురావడానికి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు యువ 2కే, యువ సమ్మేళనం లాంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ చల్ల నారాయణరెడ్డి, కాటారం, మహదేవపూర్ సీఐలు చింతల శంకర్‌రెడ్డి, ఓ.ర మేశ్, ఎస్సై జహీర్‌ఖాన్, పాఠశాల హెచ్‌ఎంలు రవిశంకర్, టీటీడబ్ల్యూఆర్ ప్రిన్సిపాల్ హేమంత్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికి సహకరించాలి

- ఏరియా జీఎం కొండయ్య

కోల్‌బెల్ట్: సింగరేణి పరిశ్రమలో రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ పి.కొండయ్య అన్నారు. స్థానిక జీఎం కార్యాలయం లో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. 2017–18 ఆర్థిక సంవత్సరంలో గడచిన 9 మాసాల్లో ఏరియాలోని కేటికే 1, 5, 6, కేఎల్‌పీ, ఓసీపీ–1 లలో 27,05,700 టన్నులు ఉత్ప త్తి చేయాలని లక్ష్యం కాగా 23,98,927 టన్నులు సాధించి 89 శాతం నమోదు చేశామన్నారు. రానున్న రోజుల్లో ఉత్పత్తి–ఉ త్పాదకతలను పెంచుటకు ప్రతి ఒక్కరూ సహకరించాల న్నారు. 2017లో ప్రమాద రహిత ఏరియాగా నమోదు కావ టం మన అందరికీ గర్వకారణమన్నారు. సమావేశంలో ఏజంట్లు రఘుపతి, టీవీరావు, వెంకట్రామిరెడ్డి, అధికారులు అప్పారావు, రవీందర్, రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న జీఎం కొండయ్య

వైద్యసేవలు విస్తృతం చేయాలి

కలెక్టర్ మురళి

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆకునూరి మురళి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మంగళవారం వైద్యా ధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు రూ. కోటి 27 లక్షల నిధులు వైద్య ఆరోగ్య శాఖ నుంచి మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ నిధుల తో జిల్లాలో 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తున్న 8 పీహెచ్ సీలు, 4 సామాజిక ఆస్పత్రుల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆస్పత్రులలోని వైద్యులు, ఫార్మాసిస్టులు, అధికారులు నలుగురితో కలిసి కమిటీ వేసుకొని అవినీతికి తావులేకుండా నిధు లను ఖర్చు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మంచి వైద్య సేవలు పొందేలా వైద్యులు సేవలందించాలన్నారు. సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, సూప రింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, వైద్యులు పాల్గొన్నారు.

కన్నెపల్లి తారురోడ్డుకు నిధులు మంజూరు

ఎస్ఎస్‌తాడ్వాయి: కన్నెపల్లి సీసీ రోడ్డు మర మ్మతులకు రూ.15లక్షల నిధులు మంజూరు చేశారు. కన్నెపల్లి నుంచి సారలమ్మ ఆర్చీ వరకు ఉన్న సీసీ రోడ్డు గుంతలు పడి అధ్వా నంగా తయారైంది. కన్నెపల్లి ఆలయం నుంచి సారలమ్మ దేవతను పూజారులు మేడారం గద్దె పైకి తీసుకొస్తారు. కాలినడకన దేవతను తీసుకువచ్చే క్రమంలో ఇబ్బంది పడకుండా రోడ్డుకు మరమ్మతులు చేయాలని పూజారులు ఇటీలే కలెక్టర్ మురళి దృష్టికి తీసుకెళ్లారు. కలె క్టర్ ఆదేశాల మేరకు పీఆర్‌శాఖ అధికారులు సీసీ రోడ్డును బీటీ వేసేందుకు అత్యవసర నిధులు కేటాయించినట్లు పీఆర్ అధికారులు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో బీటీ పనులు చేపడతామన్నారు. కన్నెపల్లి సీసీ రోడ్డు బీటీగా మారడంతో పూజారుల ఇబ్బందులు తొల గిపోనున్నాయి.

గణపేశ్వరాలయ శిల్ప సంపద అద్భుతం

గణపురం(భూపాలపల్లి): గణపేశ్వ రాలయం శిల్ప సంపద చాలా అద్భు తంగా ఉందని ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎఫల్, శిఫియాలు మంగళవారం చెప్పారు. గణపురంలోని గణపేశ్వరాల యాన్ని సందర్శించిన అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వరంగల్ జిల్లాలోని కాక తీయుల నాటి కట్టడాలను తాము సందర్శిస్తున్నామని వారు వివ రించారు. ఆలయంలోని శిల్ప సంప దను వారు ఫొటో, వీడియో కెమరాల లో చిత్రీకరించారు.



స్థానికులతో ఆలయాన్ని సందర్శించిన ఫ్రాన్స్ దేశస్తులు

డిసెంబర్‌లో 91 శాతం ఉత్పత్తి

డిసెంబర్ మాసంలో ఏరియా వారీగా ఉత్పత్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి			
ఏరియా	టార్గెట్	ఉత్పత్తి	శాతం
కొత్తగూడెం	8,60,600	8,98.751	117
ఇల్లెందు	4,75,000	3,33.437	113
మణుగూరు	5,34,000	4,98,534	113
రామగుండం-1	5,55,700	4,37,902	100
రామగుండం-2	6,85,800	3.53.651	85
రామగుండం-3	6,10.000	6,13,440	95
భూపాలపల్లి	4,59,300	3,30,615	64
ఆడ్రియాల	2,76,500	51,861	18
బెల్లంపల్లి	6,50,000	5,62,835	90
మందమర్రి	4,84,000	1,63,577	66
శ్రీరాంపూర్	5,10,800	2,49,768	83
యూజీల టార్గెట్	11.31,300	6,93,171	61
ఓపెన్‌కాస్ట్‌ల టార్గెట్	51,18,,100	49,81,971	97
ఓసీ,యూజీలు			
కలిపి,మొత్తం	62,49,400	56,75,142	91

ఓపెన్ కాస్ట్‌లలో ఉత్పత్తి జరుగుతున్న దృశ్యం



- సింగరేణి వ్యాప్తంగా భూగర్భ గనుల్లో 61, ఓపెన్ కాస్ట్‌ల్లో 97 శాతం బొగ్గు వెలికితీత
- 4 ఏరియాల్లోనే 100 శాతం, 7 ఏరియాలు వెనుకంజ

సింగరేణి వ్యాప్తంగా ఉన్న 30 భూగర్భ గనులు, 16 ఓపెన్ కాస్ట్‌ల్లో డిసెంబర్ మాసంలో 62.49,400 టన్నుల లక్ష్యానికి గాను 56,75,142 టన్నులు, అనగా 30 భూగర్భ గనుల్లో 6,93,171 టన్నులు, 16 ఓపెన్ కాస్ట్ గనుల్లో 49,81,971 టన్నులు అనగా 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది.

9 మాసాల్లో వివిధ ఏరియాలు సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలు			
ఏరియా	లక్ష్యం	ఉత్పత్తి	శాతం
కొత్తగూడెం	68,36,000	66,74,538	98
ఇల్లెందు	40,7,000	28,32,043	70
మణుగూరు	47,25,600	48,80,809	103
రామగుండం-1	45,66,100	43,44,776	95
రామగుండం-2	53,78,000	44,72,371	83
రామగుండం-3	45,70,000	54,91,281	120
భూపాలపల్లి	27.05,700	23,98,928	89
అండ్రియాల	24,65,500	4,77,822	19
బెల్లంపల్లి	50,10,000	53,32,307	104
మందమర్రి	33,75,200	18,14,564	54
శ్రీరాంపూర్	39,85,000	33,71,995	85
మొత్తం యూజీలలో	97.44,500	61,56,055	63
మొత్తం ఓసీలలో	3,79,42,600	3,58,35,379	94
గ్రాండ్ టోటల్	4,76,87,100	4,19,91,434	88

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ప్రతి నెలా మొదటివారంలో హైదరాబాద్‌లోని సింగరేణిభవన్‌లో జీఎంలతో సమీక్షా సమావేశం ఏర్పాలు చేసి ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని చెబుతున్నా ఫలితం ఉండడంలేదు. ప్రతి ఏరియా రోజువారీ లక్ష్యాసాధనకు కృషిచేయాలని, ముఖ్యంగా భూగర్భగనులలో 100 శాతం ఉత్పత్తి లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని రివ్యూమీటింగ్‌లో 11 ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీచేసినా అధికారుల తీరుమారలేదు. రోజువారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో గతంలో భూగర్భగనులు మాత్రమే వెనకబడి ఉండేవని, కానీ ఇటీవల కాలంలో ఓపెన్‌కాస్ట్ గనులు కూడా ఉత్పత్తి 100 శాతం సాధించక వెనుకబడి ఉన్నాయని ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, తొమ్మిది మాసాలలో 47,68 మిలియన్ టన్నుల లక్ష్యానికి 41.99 మిలియన్ టన్నుల ఉత్పత్తిని అనగా 88 ఉత్పత్తిని మాత్రమే సాధించిందని సింగరేణి గణాంకాల ద్వారా తెలిసింది. గత ఎడాది ఇదే మాసంలో 42,41, అదేవిధంగా 2015-16లో 43.24 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిన సంస్థ ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో సుమారు 6 మిలియన్ టన్నుల వెనుకంజలో ఉన్నట్లు సింగరేణి గణాంకాలు చెబుతున్నాయి. సంస్థ చైర్మన్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు నెలవారీ లక్ష్యాల సాధనకు ఎన్ని ప్రణాళికలు వేసినా ఏరియాలలో ఉన్నతాధికారులు వాటిని అమలు చేయటంలో విఫలమవుతున్నారని, ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో కేవలం నాలుగు ఏరియాలు (కొత్తగూడెం ఏరియా 8,70,610 లక్షల టన్నుల లక్ష్యానికి 10.18,992 టన్నులు అనగా 117%, మణుగూరు ఏరియా 113%, ఇల్లెందు 113%, ఆర్జీ-1 ఏరియా 100% ఉత్పత్తిని సాధించగా, మిగిలిన 7 ఏరియాలైన ఆర్జీ-2-85%, ఆర్జీ-3 95%, భూపాలపల్లి 64%, ఆండ్రియాలప్రాజెక్ట్-18%, బెల్లంపెల్లి-90%, మందమర్రి-66%, శ్రీరాంపూర్ ఏరియా-83%, 7 ఏరియాల్లో ఉత్పత్తి వెనుకంజలో ఉన్నాయని కార్మికులు చర్చించుకుంటున్నారు.

రీజియన్‌లో ఉత్పత్తి మెరుగు..

గడచిన 9 మసాలలో కొత్తగూడెం రీజియన్‌లోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాలలో గత నెలకంటే బొగ్గు కొంత మెరుగ్గా ఉంది. డిసెంబర్ మాసంలో మూడు ఏరియాలలో కొత్తగూడెం ఏరియా 117%, మణుగూరు ఏరియా 113%, ఇల్లెందు ఏరియా 113% ఉత్పత్తి సాధించాయి. మిగిలిన రీజియన్‌లలో ఏ రీజియన్ 100% ఉత్పత్తిని సాధించకలేక పోయాయి. 11 ఏరియాలలో కలిపి డిసెంబర్ మాసానికి 47.68 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 41.99 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసింది. అంతేకాకుండా రానున్న జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 90 పని దినాల్లో సుమారు 25.01 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలి. ఈలెక్కన ఇప్పటికి రోజుకు 2 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని భావిస్తున్న యాజమాన్యం రోజుకు 2.50 లక్షల టన్నుల ఉత్పత్తి చేస్తేనే లక్ష్యాసాధన సాధ్యమవుతుందని అధికారులు లెక్కలు వేసుకుంటున్నారు.

కొత్తగూడెం ఏరియా పెద్దన్న పాత్ర

విలేకరుల సమావేశంలో ఏరియా జీఎం



మాట్లాడుతున్న ఏరియా జీఎం రమణమూర్తి

సింగరేణి(కొత్తగూడెం): బొగ్గు ఉత్పత్తిలో కొత్తగూడెం ఏరియా పెద్దన్నపాత్ర పోషించిందని, సింగరేణి 128 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించటమే కాకుండా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో అగ్రస్థానం సాధించిందని ఏరియా జీఎం కేవీ.రమణమూర్తి తెలిపారు. మంగళవారం ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో 10 లక్షల 18 వేల 992 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయటమేకాకుండా, 10 లక్షల 2 వేల 576 టన్నులు అనగా 238 రేకుల బొగ్గును రవాణాచేసి అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. గడచిన 9 మాసాలలో 68,36,000 టన్నుల లక్ష్యానికి 66,74,538 టన్నులు, 98 శాతం సాధించిందన్నారు. కొత్తగూడెం ఏరియా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఇంత మొత్తంలో ఉత్పత్తి చేయటం ఇదే మొదటిసారని, ఇందుకు సహకరించిన అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, కార్మికులకు జీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో రానున్న మూడు మాసాలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ఏరియాకు మంచిపేరు తేవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఏజీఎం కె వి.వి.సత్యనారాయణ, డీజీఎం సివిల్ తిరుకోటి సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ సాల్మన్, డీవైజీఎం కృష్ణగోపాల్ తివారీ, డీవైజీఎం(ఐఈ)జ్యోతి, డీజీఎం (ఈ అండ్‌ఎం) బీడీవీ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు.

ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగులకు రూ.లక్ష నజరానా

సింగరేణి(కొత్తగూడెం): ఏరియా పరిధిలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ) కార్మికులకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ మంగళవారం రూ. లక్ష గిఫ్ట్‌గా అందజేసినట్లు ఏరియా డీవైజీఎం పర్సనల్ సాల్మన్ తెలిపారు. డిసెంబర్ నెలలో 238 రేకుల బొగ్గును రవాణా చేసినందుకు గాను ఈగిఫ్ట్‌ను అందజేసినట్లు తెలిపారు. సింగరేణి ఏర్పడిన నాటి నుంచి ఇంత బొగ్గును రవాణాచేయటం ఇదే ప్రప్రథమన్నా రు. ఇందుకు సహకరించిన అధికారులకు, సూపర్‌వైజర్లకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్సెంటివ్‌లు ప్రకటించినా ఊపందుకోని ఉత్పత్తి

వార్షిక లక్ష్యం 66.06 మిలియన్ టన్నులు



బొగ్గు వెలికితీస్తున్న దృశ్యం

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం గడువు మరో 90 రోజులే మిగిలింది. 2017-18 సంవత్సరంలో 66.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉండగా ఇప్పటివరకు 41.99 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనలో 88 శాతం చేరుకుంది. 2016-17 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ చివరినాటికి 42.41మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పసాధించి ముందంజలో ఈసారి మాత్రం కొంత వెనకబడింది. సింగరేణి వ్యాప్తంగా 120 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి ఆర్జీ-3 డివిజన్ నెంబర్‌వన్ స్థానంలో ఉండగా 104 శాతం బొగ్గు ఉత్పత్తితో బెల్లంపల్లి ఏరియా రెండో స్థానం, 103 శాతం సాధించి మణుగూరు మూడో స్థానంలో నిలిచాయి. 19 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి అడ్ర్యాల ప్రాజెక్టు ఏరియా చివరి స్థానంలో నిలిచింది. బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన కోసం ఇన్సెంటివ్‌లు ప్రకటించినా ఉత్పత్తి ఊపందుకోలేదు. దీంతో రాబోయే 90 రోజుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధించడానికి గడువు మాత్రమే ఉంది. వార్షిక అంచనాలకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కష్టంగా ఉన్నట్లు భావిస్తున్నారు. కొన్ని ఏరియాలో లక్ష్యాల సాధనలో దూరంగా ఉండటంతో రాబోయే మూడు నెలల్లో వార్షిక ఉత్పత్తి లక్ష్య సాధన ఏవిధంగా సాధిస్తారనేది వేచి చూడాల్సిందే.

ఉత్పత్తిపై ప్రభావం చూపనున్న మేడారం సమ్మక్క జాతర

ఈసారి మేడారం సమ్మక్క జాతర ఈనెలాఖరులో ఉండటంతో కార్మికుల గైర్హాజర్ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దీనికి ముందు వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లి జాతరలకు కార్మిక కుటుంబాలు మొక్కులు చెల్లించేందుకు వెళ్లే అవకాశం ఉండటంతో కనీసం వారం రోజులు ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశాలున్నాయి. దీంతో ఈసారి లక్ష్య సాధన అనుకున్న మేరకు సాధించే అవకాశాలు కష్టమేనని అంటున్నారు.



కంపుకొడుతున్న మురుగు కాల్వలు



మహాముత్తారం: మండలంలోని గండికామారం గ్రామపంచాయితీ పరిధిలోని చింతలపల్లిలో మురుగు కాల్వలు నిండి కంపుకొడుతున్నాయి. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు మురుగు కాల్వలను శుభ్రంచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

లోకల్ వాయిస్

ఏటీఎం ఏర్పాటు చేయాలి



మహాముత్తారం: మండల కేంద్రంలో 12 గ్రామపంచాయతీలకు ఒకేఒక తెలంగాణా గ్రామీణ బ్యాంకు ఉండటంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం వచ్చిందంటే బ్యాంకు ఎదురుగా గుంపులు గుంపులుగా జనాలు ఉండటంతో వినియోగదారులు డబ్బులు తీసుకోవడానికి, చెల్లించడానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఏటీఎం ఏర్పాటు చేయాలి.

– సంజీవ్, ములుగుపల్లి

బరిలో దిగితే.. పతకమే!

- క్రీడల్లో రాణిస్తున్న గిరిజన పాఠశాల విద్యార్థినులు
- జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ
- ప్రోత్సహిస్తే సత్తా చాటుతామంటున్న క్రీడాకారిణులు

కాటారం:

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు కేవలం విద్యకే కాకుండా క్రీడానైపుణ్యాలకు సైతం నిలయాలుగా మారుతున్నాయి. ప్రస్తుత కాలంలో చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఉండటంతో విద్యార్థులు వాటిపై ఆసక్తి పెంపొందించుకుంటూ ముందుకెళ్తున్నారు. మండలంలోని మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు క్రీడల్లో సత్తా చాటుతూ అందరి మన్ననలు పొందుతున్నారు.



రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులు

రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ

పాఠశాలలోని సుమారు 30 మంది విద్యార్థినులు కబడ్డీ, ఖోఖోలతో పాటు పలు అథ్లెటిక్స్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు. గత ఏడాది పలు ప్రాంతాల్లో జరిగిన జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో తమదైన శైలిలో క్రీడా నైపుణ్యతను ప్రదర్శిస్తూ పాఠశాల ప్రత్యేకతను చాటుతున్నారు. గత ఆగస్టు నెలలో మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చి అండర్–14, అండర్–17 బాలికల విభాగంలో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారు. జిల్లా, రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ పోటీల్లో ఆయా క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. రెండు నెలల క్రితం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో 15 మంది విద్యార్థినులు ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం రవిశంకర్, పీఈటీ వీరన్న తెలిపారు. ఏటూరునాగారంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు.

ప్రోత్సహిస్తే మరింత ముందుకు

తమ ఆవేదనను అర్థం చేసుకొని పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాకు కావాల్సిన క్రీడా సామగ్రిని అందించారని.. మున్ముందు కాలంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నుంచి ఇలాంటి ప్రోత్సాహం ఉంటే ఇంకా రాణిస్తామని విద్యార్థినులు తెలిపారు.

జాతీయ స్థాయిలో రాణిస్తా..



లాంగ్‌జంప్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి నేషనల్ మీట్‌కి ఎంపికయ్యాను. ఇదే ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో సైతం రాణించాలన్నదే నా లక్ష్యం. లక్ష్య సాధన కోసం నిరంతరం ప్రాక్టిస్ చేస్తున్నా.

– సోమన్‌పల్లి. సురేంద్ర, విద్యార్థిని

హెచ్‌ఎం, పీఈటీ ప్రోత్సాహం మరవలేనిది



రన్నింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాను. మాలో క్రీడా నైపుణ్యతను పెంపొందించడానికి హెచ్‌ఎం, పీఈటీ అందిస్తున్న ప్రోత్సాహం మరవలేనిది. వారి ప్రోత్సాహంతో మరింత ముందుకెళ్తా.

–మనీశ, విద్యార్థిని

పీఈటీ కావాలన్నదే ఆశయం..



చదువుతో పాటు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో పీఈటీ కావాలన్నదే నా ఆశయం. అందుకోసం ఇప్పటి నుంచే కష్టపడుతున్నా. ఎంత కష్టమైనా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానన్న నమ్మకం ఉంది.

– శిరీష, విద్యార్థిని

పిచ్చికుక్కల దాడిలో 15 మందికి గాయాలు

మహదేవపూర్: గ్రామంలో దాదాపు 300 కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను కరుస్తున్నాయి. మంగళవారం ఒక్క రోజు పాతఅంగడి బజారులో పిచ్చికుక్కలు 15 మందిపై దాడి చేసి గాయపరిచాయి. కుక్కలదాడిలో గాయపడిన అంగజాల సమ్మయ్య, నల్లభాగ నాగరాజు, గొడిశల రజనీ, పీ.స్వామీ, కే.శ్రీదేవి, జీ.తిరుపతి, కే.రవీ, జే.కవిత, ఆకుల శ్రీనివాస్, ఏ.సుజాత, జాగరి పర్వాతాలు, ఎస్.మహేందర్, కన్నూరి లక్ష్మీ, శ్రీనివాస్, కీర్తీ లావణ్య మహదేవపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. పాలకవర్గం పట్టించుకుని పిచ్చికుక్కల భారి నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

టీమాస్ మండల కన్వీనర్‌గా అశోక్

మహదేవపూర్: సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీమాస్) మహదేవపూర్ మండల కన్వీనర్‌గా రామినేని అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మహదేవపూర్ ఐబీ విశ్రాంతి భవనంలో రాష్ట కమిటీ సభ్యులు రమణ, జిల్లా కమిటీ సభ్యులు బందు సాయిలు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. కో–కన్వీనర్లుగా వీరమల్ల రాజబాపు, బుర్రి శివరాజు, మడె కుమార్, అంగజాల సమ్మయ్య, పత్తి మల్లేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా అరెంద రమేష్, ధర్మయ్య, సమ్మయ్య, రాములు, సత్యం, కాటవేన సమ్మయ్య, రవీందర్, కిష్టయ్య, శ్రీనివాస్, నర్సింహస్వామి ఎన్నికైనట్లు ప్రకటించారు.

లారీ ఢీకొని వృద్ధుడికి గాయాలు

డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించిన ఎడపల్లి గ్రామస్తులు

మహదేవపూర్:



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుమ్మరి లక్ష్మయ్య

మహదేవపూర్–కాళేశ్వరం ప్రధాన రహదారిపై మంగళవారం ఇసుక లారీ ఢీకొట్టడంతో కుమ్మరి లక్ష్మయ్య(65) అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఏపీ29 డబ్ల్యూ 3435 నెంబరు గల లారీ కాళేశ్వరం ఆర్చిగేటు వద్ద లక్ష్మయ్యను ఢీకొట్టింది. పడిపోయిన వృద్ధుడిని పట్టించుకోకుండా లారీ డ్రైవర్ అత్యంత వేగంగా ఇసుక క్వారీకి వెళ్లాడు. రోడ్డుపైన పడిపోయిన లక్ష్మయ్యను బాటసారులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు లారీ ప్రమాదం జరిగినట్లు తెలుసుకున్న గ్రామస్తులు అడవిలో ఇసుక లారీని ఆపి డ్రైవర్‌ను పోలీసులకు అప్పగించారు. డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మహదేవపూర్‌లోని మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహం వద్ద రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక లారీలు, ఇతర వాహనాలు నడుస్తున్నాయని, పోలీసులు చర్యలు చేపట్టి ట్రాఫిక్ నిబంధనల ప్రకారం వాహనాలు నడిచేలా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

న్యూస్ బాక్స్

ఎమ్మార్పీఎస్ దీక్షలు ప్రారంభం

మహదేవపూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని న్యూఢిల్లీకి పంపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహదేవపూర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమనేత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మహదేవపూర్ ఐబీ విశ్రాంతి భవనం ముందు నిరసన దీక్షలు చేపట్టారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రామయ్య, ధర్మయ్య, సమ్మయ్య, సత్యం, రవితేజ, వెంకటస్వామి, సారయ్య, దుర్గయ్య ఉన్నారు.

డీసీఎం డ్రైవర్స్, ఓనర్స్ కమిటీ

భూపాలపల్లి రూరల్: జయశంకర్ భూపాలపల్లిజిల్లా డీసీఎం, టాటాఏస్ ఓనర్స్, డ్రైవర్స్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సంఘం అధ్యక్షుడు భుక్యా మొగిలి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా మేదరి రఘుపతి, కార్యదర్శిగా భుక్యా సమ్మయ్య, కోశాధికారిగా తణుకు ధనుంజయ్, కార్యవర్గ సభ్యులుగా కట్టస్వామి, చిగురు సురేష్, కల్లెపల్లి మల్లేష్, అముదాల శ్రీనివాస్ ఎన్నికయ్యారన్నారు.

12



మన కాటారం

సాక్షి జయశంకర్

బుధవారం | జనవరి | 3 | 2018

'కేంబ్రిడ్జి'లో అయ్యప్ప శరణు ఘోష





కాటారం: మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి పాఠశాల ఆవరణలో పాఠశాల కరస్పాండెంట్ తాటి మంజుల– శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం కన్నుల విందుగా సాగింది. ప్రముఖ పురోహితులు మాడుగుల నాగరాజుశర్మ, గణేశ్‌శర్మ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి విగ్రహానికి పాల, జలాభిషేకాలు నిర్వహించిన అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య మెట్ల పూజ కార్యక్రమం జరిపించారు. అయ్యప్ప శరణుఘోష, కీర్తనలతో మాలాధారణ భక్తులు సందడి చేశారు. గురుస్వాములు బచ్చు అశోక్, సంపత్‌రావు, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, తెప్పెల శ్రీనివాస్, బచ్చు ప్రకాశ్, బొమ్మ ప్రభాకర్, చీమల రాజు, బండి శ్రీనివాస్, అయిత వెంకన్న, రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి

భూపాలపల్లి అర్బన్: ఈ నెల 6, 7వ తేదీలో కాకతీయ యూనివర్సిటీలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సొత్కు ప్రవీణ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో నాయకులు మంగళవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు ఎంజాల రాజేందర్, అజయ్, సతీష్, సుమన్, నితిన్, తిరుపతి, పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీల నియామకం

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం, వేములపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మాతరాసి శ్రీధర్, చిలుకమారి సదానందం, పోలు నాగరాజును పీఆర్‌టీయూ–టీఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సత్యనారాయణ, ప్రకటనలో తెలిపారు. తమ నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

మహాముత్తారం: మండలంలోని నల్లగుంటమీనాజీపేట గ్రామానికి చెందిన బండి బాపు అనారోగ్యంతో బాధపడుతూ.. సీఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు సీఎం సహాయనిధి నుంచి రూ.7వేలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును మంగళవారం టీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజు, రమేష్, రవి, ముత్యాల రాజు తదితరులు పాల్గోన్నారు.

ఇంటర్వ్యూ

పేరు: కేఆర్‌కే ప్రసాద్‌రావు, డీఎస్పీ, కాటారం

అంశం: యువతకు ఉపాధి కల్పనపై



కాటారం:

ప్రశ్న: పోలీస్‌శాఖ ద్వారా యువత కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు?

జవాబు: ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా యువతను సన్మార్గంలో తీసుకెళ్లడానికి యువ టుకే రన్, యువ సమ్మేళనం లాంటి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్రశ్న: యువతకు ఉపాధి కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: గ్రామీణ ప్రాంతంలో అనేక మంది నిరుద్యోగులు ఉన్నారు. వారికి ఉపాధి కల్పించడం కోసం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ అందజేస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎలాంటి ఉపాధి శిక్షణ అందజేశారు?

జవాబు: జిల్లా ఎస్పీ భాస్కరన్ ఆదేశాలనుసారం కాటారం సబ్ డివిజన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గతంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన కోర్సుల్లో శిక్షణతో పాటు ఆర్మీ రిక్రూట్‌మెంట్ శిక్షణ అందజేశాం.

ప్రశ్న: యువతకు మీరిచ్చే సూచన?

జవాబు: యువత తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏది లేదు. యువత మద్యం, మత్తుపదార్థాలకు దూరంగా ఉండి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకెళ్లాలి. పోలీస్‌శాఖ వారికి ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తుంది.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కళాజాతలో కళాకారుల బృందం

కాటారం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై సోమవారం రాత్రి మండలంలోని అంకుషాపూర్‌లో కళాజాత బృందం ప్రదర్శన ఇచ్చారు. పాటలు, నాటికల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో మరుగుదొడ్డి లేకపోవడం వల్ల కలిగే అనార్థలపై క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రభుత్వ పథకాల గూర్చి తెలియజేశారు. బహిరంగ మలమూత్ర విసర్జన కారణంగా పరిశుభ్రత లోపించి పర్యావరణం కాలుష్యం అవుతుందని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్మాణ వ్యయాన్ని అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్డి లేని ఇంటికి కరెంట్, తాగు నీరు, ఇతరత్ర పథకాలు నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లిక్కి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ రాజబాబు, కళాజాత బృందం సభ్యులు రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



అంకుషాపూర్‌లో ప్రదర్శన ఇస్తున్న కళాజాత బృందం

నిర్మాణలను త్వరితగతిన పూర్తిచేయాలి

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామంలో మరగుదొడ్డి నిర్మాణలను త్వరిగతిన పూర్తిచేయాలని కార్యదర్శి రాము పేర్కొన్నారు. మంగళవారం మల్లారంలో నిర్మిస్తున్న మరగుదొడ్డి నిర్మాణాలను పరిశీలించారు. ఈమేరకు ఆయన మట్లాడుతూ ఇప్పటి వరకు సగం మేర నిర్మాణాలు చేపట్టిన వారు గడువు లోగా పూర్తిచేసి ఓడీఏఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆయన వెంట కారోబార్ శ్రీకాంత్ ఉన్నారు.

కొనసాగుతున్న కళాజాత

మహాముత్తారం: మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కళాజాత కార్యక్రమం మహాముత్తారం మండలంలో ఈ నెల 1 న ప్రారంభమై విజయవంతంగ కొనసాగుతోంది. 2న కొత్తముత్తారం, 3న పోలంపల్లి, 4న నల్లగుంటమీనాజీపేట, 5న కిష్టపూర్, 6న గండికామారం, 7న గొల్లపల్లి, 8న నర్సింగాపూర్, 9న బోర్లగూడెం, 10న సింగారం, 11న స్తంభంపల్లి(పీకే), 12 పాతరేగులగూడెం, 17న ప్రేమ్‌నగర్, 18న పెగడపల్లి, 19న కనుకునూర్, 20న రెడ్డిపల్లి, 21న సింగంపల్లి, 22న యత్నారం, 23న నిమ్మగూడెం, 24న యామన్‌పల్లి, 25న కొర్లకుంట, 26న మాదారం, 27న జీలపల్లి, 28న వజినేపల్లి, 2న స్తంభంపల్లి(పీపీ), 3న ములుగుపల్లి, 4న బొగ్గులపల్లి, 5న పోలారం, 6న ఉట్లపల్లి, 7న మహబూబ్‌పల్లిలో మరుగుదొడ్ల నిర్మాణంపై కళాబృందం వారు ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

అసంక్రమిత వ్యాధులపై అవగాహన

ఎన్‌సీడీఏ పోస్టర్ ఆవిష్కరించిన వైద్యాధికారి శ్రీనివాస్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యాధికారి శ్రీనివాస్

మల్హర్:

ఎన్‌సీడీఏ (అసంక్రమిత) వ్యాధులపై ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు మంగళవారం పీహెచ్‌సీలో అవగాహన కల్పించా రు. ఈ మేరకు మండలంలోని తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎన్‌సీడీఏ పోస్టర్‌ను వైద్యాధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. మల్హర్ మండలంలో ఆయా సబ్‌సెంటర్ల పరిధిలో 30 నుంచి 65 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారికి బీపీ, షుగర్, క్యాన్సర్(నోటి, గర్భాశయ, బ్రెస్ట్) సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఆయా గ్రామాల ప్రజలకు, పరీక్షలు నిర్వహించడానికి మెడికల్ కిట్లను సైతం అందజేసినట్లు ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు.

రుద్రారంలో గ్రామ సభ



రికార్డులను చదివి వినిపిస్తున్న శంకర్‌రావు

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఇప్పటి వరకు చేపట్టిన పనులను, చేపట్టాల్సిన పనులకు సంబంధించిన ప్రణాళికను గ్రామస్తులకు చదివి వినిపించారు. అలాగే ఈనెల 3న వల్లేకుంట, అన్నాన్‌పల్లిలో, ఈనెల 4న తాడిచర్ల, చినతూండ్ల, కొండంపేట, నాచారం గ్రామాల్లో ఈనెల 5న పెదతూండ్ల, ఎడ్లపల్లి, ఈనె 6న మల్లారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోట్టెం విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ బుడిగ వెంకటేష్, ఈఓఆర్డీ శంకర్‌రావు పాల్గొన్నారు.



సేంద్రియంపై మొగ్గు

- పొలాల్లో పాడి, కోళ్ల ఎరువులు వినియోగిస్తున్న రైతులు
- అవగాహన కల్పిస్తున్న అధికారులు
- తగ్గిన పెట్టుబడి, పెరిగిన దిగుబడి

వెంకటాపురం(ఎం):

ఖరీఫ్‌లో నష్టపోయిన మెట్ట ప్రాంత రైతులు రబీలో పెట్టుబడుల తగ్గింపుపై దృష్టి సారించి అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేస్తున్నారు. రసాయనిక ఎరువుల వినియోగంపై రైతుల్లో రోజురోజుకు అవగాహన పెరిగి సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతున్నారు. రసాయనిక ఎరువుల వినియోగంతో కలిగే దుష్పారిణామాలను వ్యవసాయాధికారులు, పర్యావరణ వేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు అవగాహన కలిగిస్తుండడంతో రైతుల్లో చైతన్యం వస్తోంది. పంటలు, సాగు భూమిని రసాయనాల నుంచి కాపాడుకునేందుకు రైతులు సేంద్రియ సాగుపై మొగ్గు చూపుతున్నారు. ఖరీఫ్‌లో మండలంలోని రైతులు వరి, పత్తి సాగు చేయగా ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. దిగుబడి సాధించేందుకు రసాయన ఎరువులు విరివిగా వినియోగించినా ఎకరాకు 25బస్తాల ధాన్యం కూడా రాకపోవడంతో రైతులు నష్టపోయారు. ఎకరా వరి పొలంలో రెండు డీఏపీ, నాలుగు యూరియా, పొటాష్‌తో పాటు పురుగుమందులు ఇలా అధిక మోతాదులో ఎరువులను వినియోగించారు.



పొలంలో కోడి ఎరువును చల్లుతున్న రైతులు

పెరిగిన పెట్టుబడి ఖర్చు

రసాయన ఎరువుల వినియోగం అధికమవడంతో పెట్టుబడి ఖర్చు రెండింతలు అయ్యింది. అయినా ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో రైతులు సేంద్రియ ఎరువులపై మొగ్గ చూపుతున్నారు. ప్రస్తుతం వరి, ఆరుతడి పంటలు సాగు చేసే పొలాల్లో పాడి ఎరువు, గొర్రెలు, మేకలు, కోళ్ల ఎరువును వేస్తున్నారు. భూసారాన్ని పెంచేందుకు ఎండ్లబండ్లు, ట్రాక్టర్లలో ఈ ఎరువులను ఇప్పటికే రైతులు తమ పొలాల్లోకి తరలించారు. దీనికి తోడు మిషన్‌కాకతీయ పథకంలో పుటిక తీసిన చెరువు మట్టిని పొలాల్లోకి తరలించి భూసారాన్ని పెంచుకున్నారు.

పెట్టుబడి తగ్గింది



పశువులు, గొర్రెల ఎరువు, కోడి పెంట పొలాల్లో చల్లడంతో భూసారం పెరిగింది. ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింది. పెట్టుబడి తగ్గి అధిక దిగుబడులు వస్తున్నాయి. రసాయం ఎరువల వినియోగంతో ఎకరాకు 20 బస్తాల ధాన్యం వస్తే సేంద్రియసాగుతో 40 బస్తాల ధాన్యం వస్తున్నాయి. పశువుల, కోడి ఎరువును ఇప్పటికే పొలాల్లోకి తరలించాం.

– నరెడ్ల కోటయ్య, రైతు, వెంకటాపురం

అవగాహన కల్పిస్తున్నాం



సేంద్రియ సాగుపై గత ఏడాది నుంచి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే చాలా మంది రైతులు ఈ సాగును ప్రారంభించారు. రసాయన ఎరువులతో పెట్టుబడులు పెరుగడంతో పాటు భూసారం తగ్గుతుంది. రబీలో ఆరుతడి పంటలను సేంద్రియ విధానంలో సాగు చేస్తున్నారు. సేంద్రియ ఎరువులను వినియోగించడంతో పెట్టుబడి తగ్గి అధిక దిగుబడులు వస్తున్నాయి. ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను అందిస్తోంది.

– మేరుగు కళ్యాణి, ఏఓ, వెంకటాపురం

ఇళ్ల మధ్య మురికి కూపాలు



ములుగురూరల్: ములుగు మండలకేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఇళ్ల మధ్యలో మురికి గుంటలు ఉండడంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో మురుగు నీరు నిల్వ ఉండి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి డ్రెయినేజీలను ఏర్పాటు చేయాలి.

– కొండి మహిపాల్, ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705074445

న్యూస్‌బాక్స్

స్టడీ మెటీరియల్ అందజేత

వెంకటాపురం (ఎం): మండలంలోని నల్లగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమం వ్యవస్థాపకుడు గాదె పుష్ప–ఇన్నయ్య స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోతు రాజు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనగాం బాబురావు, సోమరాజు, భాస్కర్. జగదీష్, రఘు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయులు

సమాచారం

ములుగు: మండల కేంద్రంలోని వంద పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్నాహ్నం 2గంటల వరకు ఓపీ సేవలుంటాయి. ప్రసూతి, ఎమర్జెన్సీ 24గంటల సదుపాయం ఉంటుంది. వార్డు డ్యూటీలో ఒకరు. ఓపీలో ముగ్గురు వైద్యులు ఉంటారు.

గ్యాస్ సమాచారం

హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు బుధవారం ములుగు, వెంకటాపురం, గణపురం, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లోని పలు గ్రామాలకు సరఫరా ఉంటుంది. ఆన్‌లైన్ బుకింగ్ సెల్ 9666602345కి సంప్రదించాలి. ఇతర సమస్యలకు కార్యాలయంలో సంప్రదించాలి.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'రోగాలను పసిగట్టే పథకం'

ఏటూరునాగారం: గ్రామాల్లో దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ మెహరున్నీసా, జెడ్పీటీసీ వలియాబీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక డిస్పెన్సరీలో సార్వజనిత ఆరోగ్య పరీక్షలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. డాక్టర్, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు 30 నుంచి 65 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారని వివరించారు. రొయ్యూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా నేటి నుంచి పరీక్షలు చేయనున్నట్లు పేర్కొన్నారు. 30 నుంచి 65 లోపు వయస్సు ఉన్న 7792 మంది ఉన్నారని వారికి బీపీ, షుగర్, క్యాన్సర్, ఇతరత్ర రోగాల పరీక్షలు చేసి మందులు అందిస్తారన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్త్ సూపర్‌వైజర్లు సమ్మయ్య, రాంబాయమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, వృద్ధులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ వలియాబీ

ఆశా కార్యకర్తల వేతనాలు పెంచాలి

ములుగురూరల్: ఆశా కార్యకర్తల వేతనాలను పెంచాలని సీపీఎం మండలకార్యదర్శి ఎండీ అమ్జద్‌పాషా, కల్లుగీతా కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. రాయినిగూడెం పీహెచ్‌సీ వరణలో మంగళవారం ఆశాకార్యర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఆశా కార్యకర్తలు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు శిరీష, కార్యదర్శి దర్జ, కోశాధికారి కవిత, సభ్యులు పులక్క, సమ్మక్క, శ్రావణి, ఈశ్వరమ్మ, జయశ్రీ, సరిత, దనలక్ష్మీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అమ్జద్‌పాషా

గట్టమ్మ ఆలయ దుకాణాల వేలం

ములుగురూరల్: మేడారం మహాజాతర సందర్భంగా మండలంలోని జాకారం పంచాయతీ పరిధి గట్టమ్మ ఆలయం వద్ద దుకాణాల ఏర్పాటుకు సర్పంచ్ గండ్రత్ సాగర్ ఆధ్వర్యంలో అధికారులు వేలం నిర్వహించారు. జాకారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన వేలం ద్వారా పంచాయతీకి రూ.14.4 లక్షల ఆదాయం సమకూరినట్లు మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి కొండల్‌రెడ్డి తెలిపారు. కొండల్‌రెడ్డి వేలం పాటకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి వేలం నిర్వహించారు. కార్యక్రమంలో జాకారం కార్యదర్శి పద్మజా, యాదగిరి, ప్రసాద్, ఉప సర్పంచ్ కల్వల రవి, కారోబార్ రఘు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏపీఓకు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

ఏటూరునాగారం: ఐటీడీఏ ఏపీఓ జనరల్ వసంతరావుకు ఐటీడీఏ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఏఓ దామోదరస్వామి, హార్టికల్చర్ ఏడీ సంజీవరావు, మేనేజర్ సురేందర్, బ్యాంకు కోఆర్డినేటర్ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

12
మన ములుగు
సాక్షి జయశంకర్
బుధవారం । జనవరి । 3 । 2018



ఎంసీఏ
తిరుమల (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
హలో
మెహర్‌మహల్ (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ
శ్రీ వెంకటేశ్వర(ఏటూరునాగారం)

న్యూస్ బాక్స్

నిరుద్యోగులకు శిక్షణ

ములుగురూరల్: మండలంలోని జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో రెండో బ్యాచ్ పూర్తికావడంతో మూడో బ్యాచ్‌లో నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వను న్నట్లు వైటీసీ కో ఆర్డినేటర్ లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత నుంచి ఈ నెల 03 నుంచి 05 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. యూత్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించినట్లు తెలిపారు. నిరుద్యోగులకు కంప్యూటర్, మొబైల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, బ్యూటీషియన్, సెల్స్‌డీలర్స్ కోర్సుపై శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం 8008088392, 7674063314 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కుక్కల దాడిలో బాలుడికి గాయాలు


గాయపడిన జీవన్

వెంకటాపురం(ఎం): మండలకేంద్రం లోని ఎస్సీ కాలనీలో కుక్కలు దాడిచేయడంతో జీవన్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. జీవన్ రోడ్డు పక్కన ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. చికిత్స నిమిత్తం జీవన్‌ను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మండలకేంద్రంలో కుక్కల బెడద నుంచి రక్షించాలని ఎస్సీ కాలనీ వాసులు గ్రామపంచాయితీ అధికారులను కోరుతున్నారు.

కొనసాగుతున్న నిరాహారదీక్షలు

గోవిందరావుపేట: మండలకేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని చేపట్టిన రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాటికి 35వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు ఎమ్మార్పీఎస్ నాయకుడు కల్లెపల్లి రమేష్ మద్దతు తెలిపి మాట్లాడారు. పాతగడ్డలో నివసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీల్లో పేదలను గుర్తించి డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. 35 రోజులుగా దీక్షలు కొనసాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంత్రి, కలెక్టర్ వెంటనే స్పందించి గ్రామస్తులకు న్యాయం చేయాలన్నారు. వంగూరి నాని, మునిగాల కర్బాకర్, కలకోటి రమేష్, మంగలపల్లి శ్రీను, మాచర్ల దేవమ్మ, మామిడి కృష్ణవేణి, పద్మ, బాసుల యాదమ్మ పాల్గొన్నారు.

రోడ్లపై కూరగాయల దుకాణాలతో ఇక్కట్లు



ఏటూరునాగారం: మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో కూరగాయల మార్కెట్‌ను గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేశారు. అందు కోసం ప్రత్యేక షెడ్లను కూడా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించారు. కానీ అందులో విక్రయించకుండా బయట ఉన్న రోడ్ల వెంట విక్రయాలు జరపడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. రోడ్లపై ఉన్న కూరగాయల దుకాణాల వల్ల వాహనాల రొదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రోడ్డు వెంట కూరగాయాల దుకాణాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

భూములు ఇవ్వాలి

వెంకటాపురం(కె): మండలకేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట మరికాల గ్రామస్తులు ధర్నా చేశారు. పట్టాలు ఉన్నా రెవెన్యూ అధికారులు భూములు ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మరికాల రైతులు ధర్నా ఆందోళనకు దిగారు. సర్వే నెంబర్ 9లో మరికాలకు చెందిన 56 మంది రైతులకు సెటిల్ మెంట్ పట్టాలు ఉన్నాయని, అయినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములను సర్వే చేసి అప్పగించాలని కోరారు. ఈమేరకు తహసీల్దార్ పాలకుర్తి భిక్షంకు వినతిపత్రం అందజేశారు. 15 రోజుల్లో చేసి సమస్య పరిష్కరిస్తామని తహసీల్దార్ చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిడెం మోహనరావు, సయ్యద్ హమీద్, చిడెం శివ, సైయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

తల్లుల పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలి

ములుగు: మేడారం సమ్మక్క–సారలమ్మ తల్లుల పేరుతో ములుగు జిల్లా ఏర్పాటు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవతల పేరుతో యాదాద్రి, భద్రాద్రి, జోగులాంబ గద్వాల, రాజన్న సిరిసిల్ల పేరుతో జిల్లాలను ఏర్పాటు టీఆర్‌ఎస్ ప్రభుత్వం సమ్మక్క–సారలమ్మ తల్లులను విస్మరించారని ఆరోపించారు. మేడారం మహాజాతరను జాతీయ పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోదెం క్రిష్ణప్రసాద్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు అర్రెం నారాయణ, నాయకులు పోదెం రత్నం, ముద్దబోయిన రవి, కురెందుల విజయచందర్, నూనె శ్రీనివాస్, కుర్రి మల్లేశ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వట్టం ఉపేందర్

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ప్రమాదానికి గురి కావాడానికి కారకుడైన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని ఆశ్రమ పాఠశాల ఎదుట గిరిజన సంఘాలు, విద్యార్థి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. పదో తరగతి విద్యార్థి జవ్వా దిలీప్‌ను ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఒకటో తేదిన తమ సొంత పనులకు వెంకటాపురం పంపించారని బంధువులు ఆరోపించారు. దిలీప్ ప్రమాదానికి గురై కాలు విరిగిందన్నారు. ప్రమాదానికి కారకులైన ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి తండ్రి సమ్మయ్య, పర్షక సతీష్, చంద్రం, గొండి హన్మంతు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న విద్యార్థి కుటుంబ సభ్యులు

అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలి

ఏటూరునాగారం: ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రం నుంచి అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వావిలాల స్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట రిలే నిరహర దీక్షలను చేపట్టారు. జనార్దన్, శంకర్, గోపి, వేణుగోపాల్, పడిదల నరేష్, నెగరకంటి సురేష్, రమేష్, ప్రభాకర్, శరత్, తరుణ్, సతీష్ పాల్గొన్నారు.

ములుగు: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం ఉపవాస దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దగాని వినయ్‌కుమార్ పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

గోవిందరావుపేట: జనవరి 5, 6 తేదీల్లో భూపాలపల్లిలో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి కొత్తపల్లి మురళి పిలుపునిచ్చారు. మండలంలోని పస్రా జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావం నాటి నుంచి ఇప్పటివరకు విద్యార్థుల పక్షాన అలుపెరగని పోరాటాలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలను దోచుకోమని అనుమతి ఇచ్చినట్లుగా ఏటా 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చని అనుమతిచ్చేందుకు యత్నిస్తుందని ఆరోపించారు. ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షుడు తూర్పాటి సందీప్, ఉపాధ్యక్షుడు జగన్, శివ, రాము, అఖిల్ పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

మంగపేట: మండలంలోని మద్యం షాపుల్లో అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్న వారిపై చర్య తీసుకోవాలని టీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై ఏటూరునాగారం ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. గతంలో ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై అధికార పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సామా మోహన్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, గ్రామకమిటీ అధ్యక్షుడు కొప్పాక హన్మంతరావు, నాయకులు పున్నె మోహన్, ఈసంపెల్లి సురేందర్ ఉన్నారు.


లేఖను చూపిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

'బిల్ట్' ఎదుట క్యాజువల్ కార్మికుల నిరసన

మంగపేట: కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీ ఎదుట పీఎఫ్ కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. 1993 నుంచి 2012 ఇరకు ఫ్యాక్టరీలో పనిచేసిన సంస్థ ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని వాపోయారు. పర్మినెంటు కార్మికులతో సమానంగా పనిచేసి ఫ్యాక్టరీ అభివృద్ధిలో పాలు పంచుకున్నా తమను పట్టించుకోలేదని ఆరోపించారు.

ఉపాధ్యాయుల అక్రమ బదిలీలను నిలిపివేయాలి

ములుగు: నూతన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి అక్రమ ఉపాధ్యాయ బదిలీలను నిలిపివేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ రమేష్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమస్యల సాధనకోసం ఉపాధ్యాయులు, ఉద్యోగులు కలిసి ఉద్యమించాలని సూచించారు. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నటరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్స్‌పై హైకోర్టులో ఉన్న కేసు పరిష్కారం కోసం, పదోన్నతుల కోసం ప్రభుత్వం సహకరించాలన్నారు. క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హట్కర్ సమ్మయ్య, సేవానాయక్, సత్యనారాయణ, కరుణాకర్, మల్లయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

దేవులపల్లి విజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్, ఏటూరునాగారం

అంశం: రైతు సంక్షేమ చర్యలు



ఏటూరునాగారం:

ప్రశ్న: పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎరువుల నిర్వహణ ఎలా ఉంది.

జవాబు: పీఏసీఎస్‌లో 300 యూరియా బస్తాలు నిల్వ ఉన్నాయి. రూ.298 లకు విక్రయిస్తున్నాం. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

ప్రశ్న: ఈ పాస్ మిషన్లతో విక్రయాలు కొనసాగిస్తున్నారా?

జవాబు: ఈ పాస్‌మిషన్ పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. మరో వారంలో అందుబాటులోకి తీసుకువస్తాం.

ప్రశ్న: రైతులకు రుణాలు ఇస్తున్నారా?

జవాబు: ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ పరిధిలో 400 మంది రైతులు ఉన్నారు. వీరికి క్రాప్ రుణాలు ఇస్తున్నాం.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు?

జవాబు: అన్ని సెంటర్లు కలిపి రూ. 4 కోట్ల వరకు వ్యాపారం చేశాం. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం.

బుధవారం । జనవరి । 3 । 2018 సాక్షి



ఉన్నదంటే ఉన్నది..!

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది ఎంజీఎం ఆస్పత్రిలోని పలు విభాగాల పరిస్థితి. కొన్ని విభాగాల్లో వైద్యులుంటే పరికరాలు ఉండవు. పరికరాలు ఉన్న విభాగంలో వైద్యులుండరు. ఈ పరిస్థితుల్లో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలందడం లేదు. దీంతో కొంతమంది ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మరికొంత మంది నామమాత్రపు వైద్య సేవలతోనే సరిపెట్టుకుంటున్నారు.

ఎంజీఎంలో నామమాత్రంగా ఫిజియోథెరపీ

- విభాగంలో సంవత్సరాలుగా చేపట్టని నియామకాలు
- కాంట్రాక్టు ఫిజియోథెరపిస్టులతో అందని మెరుగైన వైద్యం
- తుప్పుపడుతున్న లక్షల రూపాయల పరికరాలు

ఎంజీఎం:

ఎంజీఎం ఆస్పత్రిలోని ఫిజియోథెరపీ విభాగానికి ప్రభుత్వం 10 ఫిజియోథెరపిస్టు పోస్టులను మంజూరు చేసింది. కానీ, ఈ విభాగం ప్రారంభమైనప్పటి నుంచి ఒక రెగ్యులర్ ఫిజియోథెరపిస్టుతోపాటు మరో ఔట్‌సోర్సింగ్ ఫిజియోథెరపిస్టు మాత్రమే పనిచేస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఇద్దరు సిబ్బందే విభాగాన్ని నెట్టుకొస్తున్నారు. కాగా, రెగ్యులర్ ఫిజియోథెరసిస్టు సైతం నాలుగేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో విభాగం మూతపడుతుందని గ్రహించిన అప్పటి పరిపాలనాధికారులు ఉద్యోగ విరమణ చేసిన ఫిజియోథెరపిస్టునే రెండేళ్లపాటు కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. అయితే ఈ ఒప్పందం సైతం రెండేళ్ల క్రితం ముగిసింది. అదే వైద్యుడిని కాంట్రాక్టు పద్ధతిలో యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫిజియోథెరపీ విభాగంలో పూర్తిస్థాయిలో ఫిజియోథెరపిస్టులను ప్రభుత్వం నియమించకపోవడంతో ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందడం లేదు. అంతేకాకుండా ఈ విభాగానికి కేటాయించిన రూ.40 లక్షల విలువగల పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి.

అధ్వానంగా వైద్య సేవలు

వివిధ ప్రమాదాల్లో గాయపడినవారు, పక్షవాతంతో అవస్థలు పడుతున్న వారు, నరాల బలహీనతతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆయా విభాగాల వైద్యులు అందించే చికిత్స, ఔషధాలతోపాటు ఫిజియోథెరపీ వైద్యం కూడా కీలకమే. అయితే ఆస్పత్రిలో ఫిజియోథెరపిస్టుల లేమితో రోగులకు నామమాత్రపు చికిత్సలు చేస్తున్నారు. ఈ విభాగానికి ప్రతి రోజు 150 నుంచి 200 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. ఈ ఇద్దరు ఫిజియోథెరపిస్టులతోపాటు ఫిజియోథెరపీ విద్యార్థులు వీరికి చికిత్స చేస్తున్నారు. అంతేకాకుండా విభాగంలో అన్ని పరికరాలను సైతం ఉపయోగించుకోలేకపోతున్నారు. ఉన్నదంటే ఉన్నది అనే చందంగా తయారైంది ఫిజియోథెరపీ విభాగం పరిస్థితి.


తుప్పు పట్టిన పరికరాలు

సదరం సర్టిఫికెట్ల మంజూరులో జాప్యం

ఎంజీఎం ఆస్పత్రిలో నిర్వహించే సదరం శిబిరాల్లో ఫిజియోథెరపీ విభాగం కీలకం. సర్టిఫికెట్ పొందే వికలాంగులు వికలాంగత్వం కలిగా ఉన్నారా లేదా అని ఫిజియోథెరపీ విభాగం నిర్ధారించాల్సి ఉంటుంది. ఫిజియోథెరపిస్టుల కొరతతో అసలు సర్టిఫికెట్ల మంజూరులో ఏమి జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది. అంతేకాకుండా సిబ్బంది లేమితో వికలాంగులు ప్రదక్షిణ చేయాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభాగంలో సరిపడా సిబ్బందిని నియమించాలని రోగులు కోరుతున్నారు.

పనుల్లో జాప్యం వద్దు

- 15 లోగా పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ మురళి ఆదేశం
- మహా జాతరపై మేడారంలో సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర సమయం దగ్గరపడుతున్నందున అభివృద్ధి పనులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. జాతర అభివృద్ధి పనులపై ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏఏ శాఖల పనులు ఎంత శాతం పూర్తయ్యాయి, ఇంకా కావాల్సిన పనుల వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో వేగం పెంచాలి

ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో మరింత వేగం పెంచాలని కలెక్టర్ ఆ శాఖ అధికారులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణ పనుల వివరాలను ఈఈ నిర్మలను అడిగారు. మరుగుదొడ్ల కోసం బేస్‌మెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద ప్లాస్టిక్ రెడీమేడ్ ట్యాయిలెట్లను ఎందుకు నిర్మించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు చెల్లిస్తే ఏర్పాటు చేస్తామన్నారని వివరించారు. ప్రత్యామ్నాయంగా సెమీ జీఐ షీట్స్ మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆమె తెలిపారు. జాతరలో ఆర్‌డబ్ల్యూఎస్ పనులే చాలా ప్రధానమని, పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫారెస్ట్ భూముల్లో అటవీ శాఖ అధికారులు మరుగుదొడ్లను నిర్మించడానికి అంగీకరించడం లేదని ఈఈ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డీఎఫ్‌ఓతో మాట్లాడారు.

ఆర్‌అండ్‌బీ పనులపై..

ఆర్‌అండ్‌బీ పనులపై కలెక్టర్ సమీక్షించారు. 350 మీటర్ల రాఘవపట్నం రోడ్డుకు బీటీ వేయాలని కలెక్టర్ సూచించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని కలెక్టర్‌కు చెప్పారు. ఈవిషయంపై కలెక్టర్ డీఎఫ్‌ఓ కిరణ్‌తో చర్చించారు. రిజర్వ్ ఫారెస్టులో బీటీ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలని డీఎఫ్‌ఓ తెలిపారు. ఐదు కల్వర్టులను పూర్తి చేసి, అనుమతి వచ్చిన తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలని కలెక్టర్ చెప్పారు. పస్రా నుంచి మేడారం వరకు పవర్, పేపర్ ప్యాచ్ వర్క్ పూర్తయినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జాతరలో బారికేడ్ల ఏర్పాట్లపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిలుకలగుట్ట నుంచి సమ్మక్క ఆర్చి వరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులతో చర్చించారు.

రైతులకు సహకరించాలి

రైతుల భూముల్లో రోడ్డుకు ఆనుకుని ట్రంచ్ కొట్టొద్దని, ఐదు మీటర్ల దూరం వదిలేసి ట్రంచ్ కొట్టేలా చూడాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రోడ్ల వెంట ఉన్న రైతుల భూములను వ్యాపార సముదాయాల కోసం అద్దెకు ఇచ్చే అవకాశం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ, శానిటేషన్, ట్రాన్స్‌కో, వైద్యశాఖ పనుల ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొత్త స్థలంలో కూడా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్ల పనులపై ప్రత్యేకంగా వారం రోజుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతరలో వైద్య సేవలు, క్యాంపుల ఏర్పాట్లపై డీఎంహెచ్‌ఓతో కలెక్టర్ చర్చించారు.

బ్లూ బుక్ తయారు చేయాలి

2018 జాతర అనంతరం పలు అభివృద్ధి పనులపై ఆయశాఖల అధికారులు బ్లూ బుక్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతరలో భక్తులకు ఎదురైన ఇబ్బందులు, భవిష్యత్ జాతరలో పనులపై అధికారులు తమ ఆలోచనల మేరకు ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. దీంతోపాటు జాతరలో ప్రతి శాఖ పనికి సంబంధించిన ఫొటోలను కూడా తీయాలని వివరించారు. బ్లూ బుక్‌పై తయారీ ఫిబ్రవరిలో ఆయా శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పీఓ చక్రధర్‌రావు, ములుగు సబ్ కలెక్టర్ గౌతమ్‌కుమార్, డీఎఫ్‌ఓ రవికిరణ్, ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, డీటీడీఓ మంకిడి ఎర్రయ్య, డీఎంహెచ్‌ఓ అలెం అప్పయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం జాతరలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీపీఓ చంద్రమౌళి అన్నారు. మేడారంలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. స్నానఘట్టాలపై చెత్తాచెదారం, పాకురు తొలగించేందుకు ముందుగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. మేడారంలోని ఏ ఏ ప్రాంతాల్లో చెత్త సేకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగారు. భక్తులు, అధికారులు మెచ్చేలా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుబాహనొద్దీన్ ఉన్నారు.

పార్కింగ్ స్థలాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

ఎస్‌ఎస్‌తాడ్వాయి: జాతరలో పార్కింగ్ స్థలాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, వరంగల్ అడిషనల్ డీసీపీ మురళి మంగళవారం పరిశీలించారు. వెంగ్లాపూర్ నుంచి మొదలుకుని మేడారం వరకు అటవీశాఖ, పోలీసు శాఖ సిద్ధం చేస్తున్న పార్కింగ్ స్థలాలను వారు సందర్శించారు. పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై అడిషనల్ ఎస్పీ స్థానిక అధికారులకు తగిన సూచనలు చేశారు. విశాలమైన ప్రదేశాల్లో పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ములుగు డీఎస్పీ రాఘవేందర్‌రెడ్డి, పస్రా సీఐ బాలాజీ, ఎస్సై కరుణాకర్‌రావు ఉన్నారు.

మేడారం కళకళ

ఎస్‌ఎస్‌తాడ్వాయి: అభివృద్ధి పనులతో మేడారం కళకళలాడుతోంది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55 కోట్ల నిధులతో ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. నిన్నామొన్నటి వరకు కుగ్రామంగా ఉన్న మేడారం ప్రస్తుతం పట్టణ శోభ సంతరించుకుంది.


ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మించిన గదులు


స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్



సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్, నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్



నిర్మాణమవుతున్న ఆర్చీ


మేడారంలో నిర్మిస్తున్న ట్రైబల్ మ్యూజియం

మేడారంలో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కోటి రూపాయలతో ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో చేపట్టిన మ్యూజియం పనులు 75 శాతం పూర్తికావొచ్చాయి. సంవత్సరాలుగా కొనసాగుతున్న మ్యూజియం పనులు ఓ కొలిక్కి రావడంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజనుల పనిముట్లు, గిరిజన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఆనవాళ్లను మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ ట్రైబల్ మ్యూజియంగా అధికారులు నామకరణం చేశారు.

- మేడారంలో ముస్తాబవుతున్న ట్రైబల్ మ్యూజియం
- రూ. కోటితో పనులు
- గ్రామాల్లో పర్యటిస్తున్న ఐటీడీఏ బృందం
- గిరిజన వస్తువుల సేకరణ షురూ

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

ఏటూరునాగారం:

పూర్వ కాలంలో గిరిజనులు వాడిన పనిముట్లు, దేవతల ప్రతిమలు, కట్టెతో తయారు చేసుకున్న సామగ్రిని సేకరించేందుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏజెన్సీ గ్రామాల్లో పర్యటిస్తోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ సెంట్రల్ గిరిజన మ్యూజీఎం కీపర్‌గా పనిచేస్తున్న శంకర్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్, ఆర్‌ఓఎఫ్‌ఆర్ డీటీపీ ఆపరేటర్ పెనక ప్రభాకర్, హైదరాబాద్ మ్యూజియానికి చెందిన రామకృష్ణ పది రోజుల నుంచి ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే) మండలాల్లో తిరిగి ప్రత్యేకంగా తయారు చేసిన గిరిజన సామగ్రిని సేకరించారు. మరో 20 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సందర్శించి ప్రత్యేక సామగ్రిని కూడా సేకరించనున్నారు. జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరుగనుంది. జాతర ప్రారంభంలోపే మ్యూజియాన్ని ప్రారంభించనున్నారు.

కమిటీ ఏర్పాటు..

మ్యూజియంలో ఎలాంటి వస్తువులు, ఏ విధంగా అమర్చాలనే విధివిధానాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. మ్యూజియానికి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ మురళి, వైస్ చైర్మన్‌గా ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు, కన్వీనర్‌గా హైదరాబాద్ మ్యూజియం క్యూరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం ట్రస్టు చైర్మన్ కాక లింగయ్య వ్యవహరిస్తారు. వీరి అనుమతితోనే మ్యూజియంలో గిరిజన సంస్కృతీసంప్రదాయాలను చూపించే వస్తువులు నిక్షిప్తం చేయనున్నారు. ఇందుకోసం రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి.



వస్తువులను సేకరిస్తున్న అధికారులు
వస్తువులను కొనుగోలు చేస్తున్న అధికారులు
దేవతల పడగ

నిధుల మంజూరు ఇలా..

గిరిజనుల వస్తువుల సేకరణకు	రూ. 3 లక్షలు
గిరిజనులకు కళాకృతుల ఏర్పాటు	రూ. 17.50 లక్షలు
దేవతల ప్రతిమల ఏర్పాటుకు	రూ. 50 వేలు
కళారూపాల చిత్రాలకు	రూ.1.25 లక్షలు
ఫొటో ఎగ్జిబిషన్‌కు	రూ.1 లక్షలు
ఆడియో, వీడియో చరిత్ర	రూ. 50 వేలు
జాతర ప్రాముఖ్యతను వివరించే పుస్తకం	రూ. 50 వేలు
గ్యాలర్స్, షోకేజ్‌ల ఏర్పాటుకు	రూ.4.75 లక్షలు
రవాణా ఖర్చులకు	రూ. 1 లక్ష


భూపతిపూర్ గిరిజనులతో మ్యూజియం వస్తువుల సేకరణ బృందం